

చలివేంద్ర కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ- బాలానగర్

మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో బాలానగర్ మండలం డిప్యూటీ తహసిల్దార్ కేసి రెడ్డి దేవేందర్ కుమారుడు స్వర్గీయ అక్షయ కుమార్ కేసి రెడ్డి జ్ఞాపకార్థం సోమవారం చలివేంద్ర కేంద్రాన్ని తహసీల్దార్ బి శ్రీనివాసులు ప్రారంభించారు.అనంతరం తహసీల్దార్ శ్రీనివాసులు మాట్లాడుతూ కార్యాలయానికి ప్రతిరోజుపనిపై వచ్చే ప్రజలందరికీ దాహార్తిని తీర్చేందుకు ఏర్పాటు చేశామన్నారు. దీనిని అందరూ సద్వినియోగపర్చుకోగలరని కోరారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది రెవెన్యూ ఇన్స్పెక్టర్లువెంకటట్ రెడ్డి. రాజేశ్వరి, శాంకరీ, శ్రీరామ్, దవలేష్, వీఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1
మంగళవారం 18 ఏప్రిల్ 2023



విచ్చలవిడిగా ఇసుక రవాణా

- ఇసుక తరలింపు అధికారుల చలువే
- పోలీసులది ప్రేక్షకపాత్ర
- వాల్టా చట్టానికి తూట్లు
- చోద్యం చూస్తున్న మైనింగ్ రెవెన్యూ, పోలీసుల శాఖలు
- ఆందోళనలో ప్రజలు



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

దుందుబి నది ఇసుక అక్రమాలకు కేరాఫ్‌గా మిగిలింది.రెండు జిల్లాల గుండా పోయే పెద్దవాగులో కోట్ల క్యూబిక్ మీటర్ల ఇసుక మేటలున్నాయి. ఈ వాగును ఆధారంగా రైతులు తమ పొంట పొలాలకు సాగునీరు అందిస్తూ... పంటలు సాగు చేసుకుంటున్నారు. అధికారిక లెక్కల ప్రకారం ఈనది ఆధారంగా లక్ష 50 వేల ఎకరాలలో వరి, మిర్చి, వేరుశనగ వంటి పంటలు సాగువుతాయి .ఇసుకను తరలించడం వల్ల దుందుబీ ఆయకట్టు బీళ్లుగా మారే అవకాశాలున్నాయి. దుందుబీ నది నుండి ఇసుకను తీయడం వల్ల మేడీపూర్, నెల్లికుదురు ఆవంచ,సిర్సవాడ వంటి గ్రామాలలో సాగుపడిపోయింది. తాజాగా ఇసుక రవాణా విచ్చలవిడిగా కొనసాగుతోంది. కల్వకుర్తి మండలం రఘుపతిపేట, పోతిరెడ్డిపల్లి,తెలకపల్లి మండలం రామగిరి, నడిగడ్డ, ఉప్పునుంతల మండల పరిధిలో కంసాన్‌పల్లి, డిండిచింతపల్లి గ్రామాల పరిధిలో రాత్రింబగుళ్లు ఇసుకను తరలిస్తున్నారు. ఒక ట్రాక్టరు బయట రూ. వేలకు అమ్ముకుంటున్నారు. గతంలో పోలీసుల కళ్లు కప్పి తరలించేవారు. ఇప్పుడు రాత్రి పగలు తేడా లేకుండా యదేచ్ఛగా మాఫియా అక్రమాలకు పాల్పడుతోంది. రోజుకు 500 ట్రాక్టర్ల ఇసుకను తరలిస్తున్నట్లు తెలుస్తోంది. స్థానిక పోలీసులు, రెవెన్యూ, మైనింగ్ శాఖలు మామూళ్ల మత్తులో ఉంటూ ఇసుక అక్రమాలకు సహకరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. చిన్న ఘటనలకే తెగ హడావుడి చేసే పోలీసులు ఇసుక తరలింపు పట్ల ఉపేక్ష ప్రదర్శిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. ఎస్పీ, కలెక్టర్ స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని పలు పార్టీలు, ప్రజాసంఘాలు కోరుతున్నారు.

ఇసుక అక్రమాలను నియంత్రించాలి

దుందుబీ నది నుంచి ఇసుకను అక్రమంగా తలించడం నిలిపేయాలి. ముఖ్యంగా పోలీసుల చోద్యం వల్లనే ఇసుక తరలిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. ఇసుక తరలించడం వల్ల ఫిల్టర్ పాయింట్లు డ్రై అవుతాయి. దీంతో పంట భూములు బీళ్లుగా మారుతాయి. ఇప్పటికైనా పోలీసులు రెవెన్యూ,మైనింగ్ శాఖలు స్పందించి ఇసుక అక్రమాలను అరికట్టాలి. లేనిచో రైతులు తీవ్రంగా నష్టపోతారు.

సి. బాల్‌రెడ్డి,
రైతుసంఘం జిల్లా అధ్యక్షులు, నాగర్‌కర్నూల్

ఇదివరకు రాత్రిపూట మాత్రమే ఇసుకను తరలించేవారు. అది ఎడ్లబండ్లతో తరలించి ఒక దగ్గర డంపు చేసి అక్కడి నుంచి ట్రాక్టర్లతో గుట్టుచప్పుడు గాకుండా తీసుకేళ్లేవారు. ఇప్పుడు పరిస్థితులు మారి పోయాయి. పట్టపగలే అధికారుల కళ్లముందే ఇసుకను తరలిస్తున్నారు. ఇసుక తరలింపులో మైనింగ్, పోలీసు, రెవెన్యూ శాఖల ప్రమేయం ఉందనే విమర్శలు వస్తున్నాయి. ఇసుకను తీయడం వల్ల బోరుబావులు పూర్తిగా డ్రై అవుతున్నాయని రైతులు తెలిపారు. దీంతో స్థానిక ప్రజా ప్రతినిధులు స్పందించకపోవడం వల్లనే మాఫియా విచ్చలవిడిగా పెట్రేగిపోతుందని రైతు సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.



కోనగట్టుపల్లి గ్రామపంచాయతీకి కోటి రూపాయల నజరానా

నవ తెలంగాణ- మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి / మహబూబ్ నగర్

మన జిల్లా నుంఎతీ జాతీయస్థాయిలో సామాజిక భద్రతలో ఉత్తమ గ్రామపంచాయతీగా రాష్ట్రపతి చేతుల మీదుగా ప్రశంసా పత్రం తో పాటు కోటి రూపాయల నజరానా జిల్లా అదనపు కలెక్టర్ సీతారామారావు, గ్రామ సర్పంచ్, కార్యదర్శి, అందుకోవడం సంతోషకరం. కోనగట్టుపల్లి గ్రామపంచాయతీని ఆదర్శంగా తీసుకొని మిగతా గ్రామపంచాయతీలు ఆదర్శవంతమైన గ్రామపంచాయతీలుగా మారాలని జిల్లా కలెక్టర్ గుగులోత్ రవి నాయక్ గారు ఒక ప్రకటన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా నుంచి అదనపు కలెక్టర్ సీతారామరావు ,జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

రెండో విడత గొర్ల పంపిణీకి ఏర్పాట్లు పూర్తి



బాలానగర్ : రెండో విడత గొర్ల పంపిణీకి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని అఖిలభారత కురుమ యాదవ సంఘం గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం తాలూకా అధ్యక్షులు మేకల శ్రీశైలం యాదవ్ , మూధ డైరెక్టర్ అన్నారు. సోమవారం అఖిలభారత కురుమ యాదవ సంఘం గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి విడతలో గొర్రెలు రానివారికి రెండో విడతలో ఇవ్వడం జరుగు తోందని తెలిపారు. అదేవిధంగా నాసిరకం గొర్రెలు కాకుండా మెరుగైనవి ఇవ్వాలని డాక్టర్స్‌ను కోరామన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శాంతన్న యాదవ్ ,ఉపాధ్యక్షులు బాలానగర్ మండలం అధ్యక్షులు సాతు శ్రీనివాస్ యాదవ్,కురువ శ్రీను రాష్ట్ర ఉపాధ్యక్షులు నాయకులు శ్రీను యాదవ్,రాజాపూర్ మండల బీసీ సెల్ కార్మిక విభాగం అధ్యక్షులు జెనిగాల శేఖర్ యాదవ్ బాలానగర్ మండలం వివిధ గ్రామాల అధ్యక్షులు నాగేశ్వర్, శేఖర్ యాదవ్, మల్లేష్, శ్రీశైలం, వెంకటయ్య కురుమ యాదవ సోదరులు, డాక్టర్స్ బాలానగర్ మండల అభివృద్ధి అధికారి కృష్ణారావు పశు వైద్యాధికారివ్యవసాయ శాఖ అధికారి రఘురాం ఉన్నారు.

నేడు రాజాపూర్ మండల సర్వసభ్య సమావేశం

బాలానగర్ : మహబూబ్‌నగర్ జిల్లా రాజాపూర్ మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం మంగళవారం ఉదయం 10:30 గంటలకు సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో లక్ష్మీదేవి తెలిపారు.ఈ సమావేశం మండల అధ్యక్షురాలు సుశీల అధ్యక్షతన నిర్వహించనున్నట్లు తెలిపారు. మండల ఎంపీటీసీలు, సర్పంచులు అధికారులు సమయపాలన పాటించాలని ఆమె కోరారు.

శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలు భాగస్వామ్యం కావాలి



మహబూబ్ నగర్ : జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలు భాగస్వాములు కావాలని జిల్లా ఎస్పీ కే నరసింహ తెలిపారు. సోమవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదులు స్వీకరించారు. భాగంగా ప్రజల సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ చిత్తశుద్ధితో పని చేస్తుందని, బాధితులకు అండగా ఉంటు ఫిర్యాదుల పై వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ప్రజావాణి సందర్భంగా వివిధ సమస్యల పై వచ్చిన 15 ప్రజా ఫిర్యాదులను జిల్లా ఎస్పీ స్వీకరించారు. పిర్యాదు దారులు సివిల్ వివాదాలను కోర్టులోనే పరిష్కరించుకో వలసిందిగా వారికి సూచించారు.

వైయస్సార్ తెలంగాణ పార్టీ నాయకుడికి ఘనసన్మానం

నవతెలంగాణ.. మహబూబ్ నగర్

విదేశియాత్ర(ఆస్ట్రేలియా)కు వెళుతున్న వైఎస్సార్ తెలంగాణ పార్టీ సీనియర్ నాయకుడు మహ్మద్ హైదర్ అలీని సోమవారం జిల్లా కేంద్రంలో అయన మిత్రబృందం ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా ఆయనను పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. విదేశీయాత్ర దిగ్విజయంగా పూర్తి చేసుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో మిత్రబృందం అసద్, ఎజాజ్, ఆసిఫ్, సాదఖ్, హఫీజ్, మొయిన్, హాదీ, సయిద్, ఇమ్రాన్, అఖిల్, ఇద్రీస్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా హైదర్ అలీని ఆయన నివాసంలో రియల్ ఎస్టేట్స్ అసోసియేషన్ అధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. కార్యకమంలో చందు యాదవ్, సురేందర్ గౌడ్, వెంకటేశ్వచారి, రమేష్ శ్రీను, పవన్ తదితరులు పాల్గొన్నారు.

మోడీ పాలనలో పేదల సంక్షేమానికి సంక్షోభం : సీపీఐ

నవతెలంగాణ -మహబూబ్ నగర్

నరేంద్ర మోడీ పాలనలో పేదల సంక్షేమానికి సంక్షోభం వచ్చిందని సీపీఐ మహబూబ్ నగర్ నియోజకవర్గ కార్యదర్శి పి సురేష్ ఆరోపించారు. సోమవారం బండమీదిపల్లిలో ఇంటింటా సీపీఐ ప్రజాపోరు పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అచ్చేదిన్ అంటూ జపిస్తూ ఆచరణాలలో మాత్రం పేదలు సామాన్య మధ్యతరగతి ప్రజల సంక్షేమ నిధులకు కోతలు పెడుతూ సంక్షేమ సంక్షోభం సృష్టిస్తున్నారని వారు ఆరోపించారు. మోడీ చెప్పే సబ్కా సాథ్ సబ్కా వికాస్ కేవలం మోడీ ప్రభుత్వానికి మూల స్తంభాలైన తాబేదారులైన ఆదాని, అంబానీ లాంటి శతకోటీశ్వరులకు మాత్రమే వచ్చిందని ధ్వజమెత్తారు. మోడీ ప్రభుత్వం అర్ధరాత్రి రద్దు చేసిన పెద్ద నోట్ల రద్దువల్ల తెస్తానన్న నల్లధనం ఎక్కడ దాచారని ఎంతమంది పేదలకు పంచారని నిలదీశారు. దేశంలో నిరుద్యోగ సమస్య చాప కింద విజృంభిస్తుందని అన్నారు. గ్రామీణ ఉపాధి హామీ చట్టం నిధులు 90 లక్షల కోట్ల నుంచి 60 లక్షల కోట్ల తగ్గించి నిర్వీర్యం చేస్తూ ఉపాధి హామీ పనులను ఎత్తివేసే కుట్రలు చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో ఆహార భద్రత తుట్లుపొడుస్తూ గోడౌన్లో ఆహార ధాన్యాల నిలువలు పక్కదారి పట్టిస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలు తిప్పి కొట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎం. రామ్మోహన్, సిపిఐ నాయకులు ఎస్.సంతోష్, శివన్న, పర్వతయ్య గౌడ్, లక్ష్మయ్య, విష్ణు, కృష్ణయ్య, పెంటయ్య చారి, వీరేందర్, నరసింహ, భాగ్యమ్మ, పార్వతమ్మ, లక్ష్మి, పద్మ, బాలేశ్వరి, చిన్నమ్మ, మహేశ్వరి పాల్గొన్నారు.



పాత కలెక్టరేట్ ఎస్బిఐని తరలించొద్దు

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



ఎస్బిఐ పాత కలెక్టరేట్ బ్రాంచ్ ను నూతన కలెక్టరేట్ కు తరలించడం మానుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నల్లవెల్లి కురుమూర్తి డిమాండ్ చేశారు. సోమవారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఎస్బిఐ రీజినల్ మేనేజర్ శ్రావణ్ కుమార్ రెడ్డి, స్థానిక ఎస్బిఐ శాఖ క్యాషియర్ వినోద్ గారికి వేర్వేరుగా వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పదేళ్ల క్రితం పాత కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఎస్బిఐ శాఖను ఇక్కడే కొనసాగించాలని వారు విజ్ఞప్తి చేశారు.ప్రధానంగా ప్రభుత్వ రంగ శాఖ అయినా ఎస్బిఐ వ్యాపార లావాదేవీలు అధిక మొత్తంలో ఉన్నప్పటికీ పాత కలెక్టరేట్ ఆవరణలో ఉన్న ఎస్బిఐ శాఖను నూతన కలెక్టరేట్లోకి మార్చడం సమంజసం కాదన్నారు. పాత కలెక్టరేట్ ఆవరణలో ఉన్న ఎస్బిఐ శాఖను యధావిధిగా కొనసాగించాలని కోరారు. కార్యక్రమంలో కృష్ణయ్య ఉన్నారు.

ఘనంగా ఆదినారాయణకు సన్మానం



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

జిల్లా స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ గా పనిచేసిన ఆదినారాయణ మహబూబ్ నగర్ జిల్లా నుండి హైదరాబాద్ డిటెక్టివ్ డిపార్ట్మెంట్ కి బదిలీ అయ్యారు. సందర్భంగా జిల్లా ఎస్పీ కే నరసింహ వీడ్కోలు తెలిపారు. సోమవారం సమావేశం ఏర్పాటు చేసి సన్మానం కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ ఆదినారాయణ విధి నిర్వహణలో ముక్కుసూటిగా వ్యవహరించే వ్యక్తిని గుర్తు చేశారు. ప్రతి పోలీస్ అధికారికి బదిలీ సర్వసాధారణంగా జరుగుతుందని తెలిపారు. ఇక్కడ మీరు నిర్వహించిన ఈ సేవలను కడి ప్రజలందరూ గుర్తుంచుకుంటారని ఎక్కడ మీరు పనిచేసిన ఇదే విధానాన్ని కొనసాగించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో నందు ఏఆర్ అడిషనల్ ఎస్పి సురేష్ కుమార్, డీఎస్పీలు మహేష్ , జీవి రమణ రెడ్డి , లక్ష్మణ్ , శ్రీనివాసులు పాల్గొన్నారు.

సంక్షేమ పాలన వైయస్సార్‌తో సాధ్యం

నవ తెలంగాణ-మహబూబ్ నగర్

తెలంగాణలో సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేది వైఎస్ఆర్ షర్మిల పాలనలోని సాధ్యమవుతుందని మహబూబ్ నగర్ నియోజకవర్గ వైయస్సార్టీపీ ఇంచార్జ్ రవి ప్రకాష్ అన్నారు. సోమవారం న్యూ టౌన్‌లో గడప గడపకు వైయస్సార్‌టీపీ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి ఆయన చేసిన సంక్షేమ పథకాలను వివరించడం వివరించారు.ఆయన మాట్లాడుతూ.. వైయస్సార్ సంక్షేమ పాలన తిరిగి రావాలంటే షర్మిలకే సాధ్యమౌతుందని తెలిపారు.ప్రజల కొరకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టాడు. ప్రతి ఒక్కరి పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, ఇంటింటికి నల్ల తాగునీటి సదుపాయం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడు సునీల్, పట్టణ అధ్యక్షులు మహేందర్ జి, బీసీ నాయకులు అశోక్ పాల్గొన్నారు.

'వీవోఏల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలి '

నవ తెలంగాణ- జడ్చర్ల



ఐకేపీ,వివోఏల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య అన్నారు. సోమవారం సీఐటీయూ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు ఐకేపీ వివో ఎలా నిరవధిక సమ్మెను జడ్చర్ల మండలంలో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ గ్రామస్థాయిలో దాదాపు 18 వేల మంది వివో ఏలు గ్రామ సంఘాల సహాయకులు పనిచేస్తున్నారనీ అన్నారు.19 సంవత్సరాల నుండి గ్రామాలలో మహిళల అభ్యున్నతికి మహిళా స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేస్తూ మహిళలు ఆర్థికంగా సామాజికంగా ఎదగడానికి వారికి అవగాహన కల్పిస్తూ చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునేలా ప్రోత్సహిస్తూ వీరిలో అత్యధికులు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ చెందినవారే నని, టిఆర్ఎస్ ప్రభుత్వం న్యాయమైన కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులతో పాటు తాత్కాలిక పద్ధతుల్లో పనిచేస్తున్న వివోఏ లాంటి వారిని కూడా రెగ్యులర్ చేస్తామని ఎంతో ఆశతో ఎదురు చూశారు కానీ తెలంగాణ రాష్ట్రం వచ్చి 9 సంవత్సరాలు గడిచిన వివోఏల బతుకులు ఏమి మారలేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఇదేగాక ప్రభుత్వం చేపడుతున్న అన్ని సంక్షేమ పథకాల్లో వీరు భాగం పంచుకుంటున్నారని తెలిపారు.వివోల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలని గత నెల 17 18 19 తేదీల్లో టోకెన్ సమ్మె నిర్వహించామన్నారు. కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. డెంటి కార్డ్స్ ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని, 10 లక్షల బీమా సౌకర్యం అర్హత గల వ్యక్తులకు సీసీలుగా ప్రమోషన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విఓఎ లా జిల్లా కార్యదర్శి రమేష్, కోశాధికారి వాసియా బేగం రమాదేవి, సరస్వతి, అలివేల, బుజ్జి, రాజు, శంకర్ పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ అభివృద్ధి పనులు సక్రమంగా చేయాలి

నవ తెలంగాణ- వంగూరు

గ్రామ పంచాయతీ అభివృద్ధి పనులు సక్రమంగా నిర్వహించాలని సోషల్ ఆడిట్ టీం పర్యవేక్షకులు అశోక్ కుమార్ అన్నారు. సోమవారం వంగూరు మండలంలోని కొండారెడ్డిపల్లి గ్రామ పంచాయతీ సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోషల్ ఆడిట్ చేసినప్పుడు ఎలాంటి పేదలు లేకుండా పూర్తిగా రికార్డులు ఎప్పటికప్పుడు చేసిన అభివృద్ధి పనులపై సక్రమంగా ఉంచాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బీమమ్మ ఎంపీడీవో విజయభాస్కర్ ఏపీఓ లక్ష్మయ్య లాలు యాదవ్ అనిల్ కుమార్ గ్రామ పెద్దలు తదితరులు ఉన్నారు.

నిబంధనలు గాలికి ..?

- ఇంటర్ విద్యార్థుల నుంచి రవాణా ఖర్చులు వసూలు ?
- పట్టించుకొని పాలకులు



నవతెలంగాణ-మహమ్మదాబాద్

ఒక విద్యార్థి నుంచి 750 నుంచి 1000 మధ్య వసూలు నిబంధనలకు నీళ్లు... నిరుపేద, తల్లిదండ్రులు లేని, బడి బయటి విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సమగ్ర శిక్ష అభియాన్ ద్వారా కస్తూర్బా గాంధీ విద్యాలయను ఏర్పాటుచేసి.6వ తరగతి నుండి ఇంటర్మీడియట్ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నారు. విద్యతోపాటు, ఉచిత భోజన సౌకర్యం కల్పిస్తున్నారు. దీనికి ఆకర్షితులై తల్లిదండ్రులు, పోషకులు తమ పిల్లలను ఎలాంటి ఖర్చు లేకుండా చదివించవచ్చని కేజీబీవీ....లో చేర్పితే ఇంటర్ విద్యార్థులను పరీక్ష కేంద్రాలకు తీసుకపోవాల్సినా పేరుతో రవాణా ఖర్చుకు సంబంధించి 750 రూపాయల నుంచి1000రూపాయల వరకు ఒక విద్యార్థి దగ్గర నుంచి వసూలు చేశారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.నిబంధనలకు విరుద్ధంగా మహమ్మదాబాద్ కేజీబీవీ లో సుమారు128 మంది విద్యార్థుల నుంచి డబ్బులు వసూలు చేశారని చెప్తున్నారు. డబ్బులు వసూలు చేయాలని నిబంధన ఎక్కడ లేకున్నా సదురు కేజీబీవీ.. లో మహమ్మదాబాద్ నుంచి నంచర్ల ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రానికి రవాణా కొరకు డబ్బులు వసూలు చేసినట్లు ఆరోపణలు వస్తున్నాయి.

బిల్లు వచ్చిన వెంటనే విద్యార్థులు డబ్బులు విద్యార్థులకు ఇస్తాం

విద్యార్థుల నుంచి మా సిబ్బంది గాను నేను గాను ఎలాంటి డబ్బులు వసూలు చేయలేదు. పరీక్షలకు వెళ్లి వచ్చేందుకు విద్యార్థులు ఆటో రవాణా చార్జీలు ఆటో వాళ్లకి ఇచ్చారు.దీనికి సంబంధించిన బిల్లు..పై అధికారులకు పంపించడం జరిగింది. బిల్లు వచ్చిన వెంటనే విద్యార్థులు డబ్బులు విద్యార్థులకు ఇస్తామని తెలిపారు.

-ఎస్ఓ లక్ష్మీ బాయి

రవాణా చార్జీలు ఎస్ఓలు భరించాలి

ఇంటర్మీడియట్ విద్యార్థుల నుంచి ఎలాంటి డబ్బులు వసూలు చెయ్యరాదు.రవాణా చార్జీలు ఎస్ఓలు భరించాలి లేదా ఆటో వాళ్లను బిల్లు శాంక్షన్ వచ్చేవరకు ఆపాలి. ఒకవేళ వసూలు చేసినట్లు ఉంటే చర్య తీసుకుంటాం.

- పల్లవి సెక్టోరియల్ ఆఫీసర్

అరగ్రేటంతోనే అదుర్స్

- తండ్రికి దగ్గ తనయుడిగా తండ్రి బాటలో ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి
- పరిగి నియోజకవర్గ అభివృద్ధికి నిరంతర కృషి
- 19 వందల కోట్లతో నియోజకవర్గ అభివృద్ధి



నవతెలంగాణ మహమ్మదాబాద్

ప్రజల సాధకబాదలేరిగిన కొప్పుల కుటుంబానికి పరిగిలో ఎనలేని ప్రజాదారణ ఉంది... ఎమ్మెల్యే గా మహేష్ రెడ్డి రాజకీయ అరగ్రేటం చేసిన మొదటి సారి ఆయనను ఎమ్మెల్యే పదవి వరించింది... తండ్రి కొప్పుల హరీశ్వర్ రెడ్డి పరిగి నియోజకవర్గంలో 5సార్లు ఎమ్మెల్యేగా గెలిచి పరిగిలో తనకంటూ స్థానాన్ని నిలుపుకున్నారు. తండ్రి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ప్రజలతో ఎలా మమేకమై ఉండాలో అప్పటినుండే నేర్చుకుని "కార్యకర్తలతో ప్రజలతో" కలుపుగోలుగా ఉండేవారు. ఎమ్మెల్యేగా లేనప్పుడు కూడా ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి సహాయ సహకారాలు అందించి చిన్నతనం నుండి ప్రజల్లో కలిసి పోయారు. 2018లో తండ్రి ప్రత్యక్ష రాజకీయాల నుండి తప్పుకోగా తండ్రి హరీశ్వర్ రెడ్డి కి ముఖ్య మంత్రి చంద్రశేఖర్ లకు బలమైన స్నేహసంబంధాలు ఉండడంతో మహేష్ రెడ్డికి ఎమ్మెల్యే టికెట్టు లభించింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రఖ్యాతి కాంగ్రెస్ అభ్యర్థి పై భారీ మెజార్టీతో గెలుపొందారు.



అప్పటినుండి ఇప్పటివరకు నిరంతరం నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తూ పరిగి తాలుకను సహా సహకారాలతో అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీర్చిదిద్దారు. 19 వందల కోట్లతో పరిగి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేశారు. ఎమ్మెల్యే నిధులతో గ్రామాలకు ఏ అవసరం వచ్చినా వారికి నిధులు కేటాయించి గ్రామాల అభివృద్ధికి కృషి చేశారు.

- మరోసారి కొప్పులకే కిరీటం

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మరోసారి కొప్పుల మహేష్ రెడ్డికి ఎమ్మెల్యే కిరటం వరించబోతుందని నియోజకవర్గంలో రాజకీయ మేధావులు, విద్యావేత్తలు చర్చించుకుంటున్నారు.

- నిరంతరం ప్రజల మధ్యనే ఉంటూ

ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుండి నేటి వరకు ప్రజల మధ్యనే ఉంటూ వారి ఏ సమస్య వచ్చినా తనున్నంటూ భరోసా కల్పించారు. ఆపదలో ఉన్న వారికి ఎల్ఓసిలు ఆసుపత్రిలో పాలై ఆర్థిక ఇబ్బందులు పడ్డ వారికి సీఎం రిలీఫ్ ఫండ్ లు ఇప్పించడం పార్టీలకు అతీతంగా తన దగ్గరకు వచ్చిన ప్రజలందరికీ కాదనకుండా సహాయ సహకారాలు అందిస్తున్నారు.



వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని వినతి

వనపర్తి రూరల్ : వరి కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించి రైతులను ఆదుకోవాలని బీసీ పొలిటికల్ జేఏసీ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ రాచాల యుగేందర్ గౌడ్ సోమవారం కలెక్టర్ తేజస్ నందులాల్ పవార్ కు వినతిపత్రం అందజేశారు. రబీ సీజన్లో పండిన వరి ధాన్యం కల్లాలోకి వచ్చి15 రోజులైనా వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభి ంచ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు ఎదుర్కొంటున్న పరిస్థితులను ప్రభుత్వం గుర్తిం చాలని ఎండలకు వరి ధాన్యం తాళ్లుగా మారి తూకం తక్కువగా వస్తే రైతులు తీవ్రంగా నష్ట పోయే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఎండలకు ధాన్యంరాసుల వద్ద రైతులు పడిగాపులు గాస్తూ.. రైతులు అనారోగ్యం పాలవుతున్నట్లు తెలిపారు.ఇకనైనా ప్రభుత్వం రైతుల ఇబ్బం దులను దృష్టిలో ఉంచుకొని వెంటనే వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి రైతులకు మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు.

మెడికల్ కిట్ల పంపిణీ



ఆత్మకూరు : పట్టణంలోని ఐసీడీఎస్ కార్యాలయంలో ఆత్మ కూరు , అమరచింత మండలాల కేంద్రా లలోని అంగన్వాడీ టీచర్లకు సోమ వారం మెడి కల్ కిట్లు పంపిణీ చే శారు. ఈ సందర్భంగా సీడీపీఓ భా రతి మాట్లాడుతూ. చిన్నపిల్లలకు వచ్చే వివిధ వ్యాధులకు సంబంధించిన మందులు ఉంటాయని పేర్కొన్నారు. వీటిని పిల్లలకు వినియోగించుకోవాలి అని అంగన్వాడీ టీచర్లకు సూచించారు. కార్యక్రమంలో వివిధ మండలాలు అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు .

ఆధార్ నవీకరణ వేగవంతం చేయాలి

- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

నవతెలంగాణ - వనపర్తి

జిల్లాలో ఆధార్ నవీకరణ ప్రక్రియను వేగవంతం చేయడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని ఆధార్ తీసుకొని 10 సంవత్సరాలు దాటిన వారు తప్పని సరిగా ఆధార్ (నవీకరణ) అప్డేట్ చేసుకోవాలని కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. సోమవారం ఐ డీ ఓ సీ హాలులో డిస్ట్రిక్ట్ లెవెల్ ఆధార్ మానిటరింగ్ కమిటీ మీసేవ సెంటర్ల ఆపరేటర్లు జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించి ఆదార్ కార్డు పొంది 10 సంవత్సరాలు పూర్తయిన ప్రతి ఒక్కరూ తమ కార్డు పూర్తి వివరాలతో నవీకరించుకోవాలన్నారు. కేంద్ర, ప్రభుత్వం కొత్త నిబంధనల ప్రకారం ప్రతి ఒక్కరికి ఆధార్ కార్డు ఉండాలని, పేరులో మార్పు చేయాలన్న, పుట్టిన తేది మార్చాలన్న జెండర్ (లింగం) తప్పుగా నమోదైతే మార్చుకోవాలని అందుకు అధికారులు అందరికీ ఆధార్ నవీకరణ పై అవగాహన కల్పించాలని తెలిపారు. ఆధార్ కార్డు పేరుతో చేసే మార్పుల ద్వారా జరిగే మోసాలను అరికట్టేందుకు యూఐడీఏఐ జారీ చేసిన ఆదేశాలను ఆధార్ కేంద్రాల వారు తప్పని సరిగా పాటించాలన్నారు. ఆధార్ కార్డు లో సవరణలు చేసుకునే వారి వయస్సును బట్టి మూడు కేటగిరీలుగా విబాజించారని, 0-5. సంవత్సరాల వయస్సు గల పిల్లలకు మొదటి క్యాటగిరి, 18 సం. లోపు వారిని రెండో క్యాటగిరి, 18 సం పై బడిన వారిని మూడో క్యాటగిరిగా చేసారని, మూడు రకాల దరకాస్తు పత్రాలను పెట్టారని తెలిపారు. ప్రభుత్వ గైడ్ లైన్స్ ప్రకారం ధరల పట్టికను తెలుగులో డిస్ప్లే లో ఉండాలని అన్నారు. ఆధార్ నమోదు కోసం బర్త్ సర్టిఫికేట్, పాన్ కార్డు, రేషన్ కార్డు, ఓటర్ ఐ డీ, బ్యాంకు పాస్ పుస్తకం ఏదైనా ఐడీ ప్రూఫ్ తో అప్డేట్ చేసుకోవాలన్నారు. మొబైల్ నెంబర్ తప్పని సరిగా ఉండాలని, మున్సిపల్ కమిషనర్, తాహసీల్దార్ జారీ చేసిన గుర్తింపు పత్రాలను చూపాలన్నారు. ఆధార్పై ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఉంటే వనపర్తి జిల్లాగా మార్చుకోవాలని సూచించారు. తాహసీల్దార్లు చెక్ లిస్ట్ ప్రకారం ఆధార్ సెంటర్స్ తనిఖీ చేయాలన్నారు. ఫేక్ డాకుమెంట్స్ ఉంటే క్రిమినల్ కేసులు బుక్ చేస్తా మన్నారు. క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేసి వెరిఫికేషన్ చేయాలని, ఆధార్ సెంటర్లు ఆది వారం కూడా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఆర్.డీ. ఓ. పద్మావతి, ఆధార్ మానిటరింగ్ కమిటీసభ్యులు, జిల్లాఅధికారులు, మీ సేవ ఆపరేటర్స్ పాల్గొన్నారు.

దరఖాస్తులను పరిష్కరించాలి : కలెక్టర్

ప్రజావాణి కార్యక్రమం ద్వారా దరఖాస్తుదారుల నుంచి అందిన





దరఖాస్తులను పరిశీలించి, వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఐ.డీ.ఓ.సీ. ప్రజావాణి సమావేశ మందిరంలో కలెక్టర్ ప్రజావాణి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన దరఖాస్తుదారుల ఫిర్యాదులను స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ సమస్యలకు సంబంధించి మొత్తం 52 దరఖాస్తులను స్వీకరించినట్లు తెలిపారు. దరఖాస్తులను పరిశీలించి, వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) డి.వేణుగోపాల్, ఆర్. డి. ఓ. పద్మావతి జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఎకరాకు రూ. 40 లక్షలు ఇవ్వాలి

- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి



వీపనగండ్ల : సింగోటం, గోపాల్ దీన్నే రిజర్వాయర్ లింక్ కెనాల్ లో భూములు కోల్పోతున్న భూ నిర్వాసితులకు ఎకరాకు రూ.40 లక్షలు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల ఆంజనేయులు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బాల్ రెడ్డి, భూ నిర్వాసితుల పోరాట సంఘం మండల కన్వీనర్ రామచంద్రయ్యగౌడ్ అన్నారు. సోమ వారం సింగోటం, గోపాల్ దీన్నే రిజర్వాయర్ లింకు కెనాల్ లో భూములు కోల్పోతున్న రైతులు, భూ నిర్వాసితుల కమిటీ ఆధ్వర్యంలో తాహ సీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు.ఈ ధర్నాను ఉద్దేశించి వారు మా ట్లాడుతూ కొర్లకుంటలో పోలీస్ బలగాలతో రైతులకు ఇష్టం లేకుండా వారి పొలాల్లో సర్వే చేయడంతో రైతులు ఆందోళనకు గురవు తున్నారన్నారు. ఒకవైపు బహిరంగ మార్కెట్లో రూ.15 లక్షల నుంచి 20 లక్షలు వరకు భూములు కొనుగోలు చేస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం భూములు కోల్పోతున్న రైతులకు ఎకరాకు రూ.40లక్షల ఇస్తేనే రైతులకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. లేదంటే భూమికి భూమి బదులు కొనుగోలు చేసి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే , ప్రజా ప్రతినిధులు , అధికారులు స్పందించి రైతులకు న్యాయం చేయాలని, లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తా మని హెచ్చరించారు.అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తాహ సీల్దార్ పాండునాయక్కు అందజేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షులు బాలగౌడ్, నాయకులు సీహెచ్ వెంకటయ్య, తిరుపతయ్య, రైతులు గోపాల్నాయక్ నరసింహ నాయుడు, రవీందర్, కృష్ణయ్య,శ్రీనివాసులు, నరసింహ ,మోహన్గౌడ్ , రాముడు,నిరంజన్ తది తరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న వారోత్సవాలు..



ఆత్మకూరు : పట్టణంలోని లోయర్ జూరాల విద్యుత్ ఉత్పత్తి కేంద్రం వారి నివాసాలు పీజేపీ క్యాంప్వద్ద సోమవారం అగ్నిమాపక కేంద్రం సిబ్బందితో అక్కడున్న ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులకు బహుళ అంత స్తుల భవనాలు అగ్నిప్రమాదం జరిగినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు , వంటగదిలో కిరోసిన్,పెట్రోలు లాంటివి ఉంచరాదని తదితర వాటిపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర అధికారి జే.శ్రీనివాసరావు, సిబ్బంది నరేష్ గౌడ్ ,నరసింహారెడ్డి, భానుచందర్, వెంకటేశ్వర రెడ్డి, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత : ఎమ్మెల్యే



కొత్తకోట: మండలంలోని మిరాసిపల్లి గ్రామానికి చెందిన అంజన్ గౌడ్ కు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కునుఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి సోమవారం బాధితునికి అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మా ట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాలకు సీఎం సహాయనిధి అండగా ఉందన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అంజన్గౌడ్ అనే వ్యక్తికి రూ.28వేలు మంజూరైనట్లు తెలిపారు. నియోజకవర్గంలో ఇప్పటివరకు 12వేల మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుంత మౌనిక, మున్సి పల్ చైర్పర్సన్ పొగాకు సుఖేసిని విశ్వేశ్వర్, సీడీసీ చైర్మన్ చెన్నకేశవరెడ్డి, వైస్ చైర్మన్ జయమ్మ, రైతు సంఘం అధ్యక్షుడు కొండారెడ్డి,సింగిల్ విండో అధ్యక్షుడు వాసుదేవ రెడ్డి, కౌన్సిలర్లు ఖజమైనోద్దీన్, పద్మ, రామ్మోహన్ రెడ్డి, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు వసీం, వహీద్ పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందు..





వీపనగండ్ల : మండలంలోని కల్వరాల గ్రామంలో రంజాన్ పండుగ ను పురస్కరించుకొని గ్రామ మసీదులో సర్పంచ్ రఘునాథ్రెడ్డి ముస్లిం సోద రులకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయడం జరిగింది హిందూ ముస్లింలకు హిందూ..ముస్లిం భాయ్ భాయ్ అని ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవ త్సరం కూడా ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. కార్యక్రమంలో మై నార్టీ మజీద్ కమిటీ గ్రామ అధ్యక్షుడు ఎండీ సర్దార్, వైస్ ప్రెసిడెంట్ జావిద్, నాయకులు గఫార్, రషీద్, నాయకులు రవీందర్రెడ్డి, రమేష్ ,కుర్మయ్య , రమేష్, పాఠశాల చైర్మన్ కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్ : ఆత్మకూర్ మున్సిపాలిటీ పరిధిలోని పెద్ద మసీదు వద్ద సోమవారం మాజీ శాసనసభ్యులు కీర్తిశేషులు వీరారెడ్డి కుమారుడు కే ప్రశాంత్రెడ్డి ఆధ్వర్యంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇచ్చారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లింల అభ్యున్నతికి కృషి చేసింది కాంగ్రెస్ పార్టీ అని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు పరమేష్ ,పట్టణ అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు, నియోజకవర్గ యువజన నాయకులు తులసిరాజు,జిల్లా నాయకులు మొగిలి గంగాధర్గౌడ్ ,మాజీ జెడ్పీటీసీ బాల కిష్టన్న, మైనార్టీ నాయకులు చాంద్ పాషా, మొబైల్ ఖాజా ,బీసీ సెల్ నా యకులు గాండ్ల రఘు, దోమ శ్రీనివాసులు ఆరేపల్లి మహిమద్, షబ్బీర్ , అజయ్ కుమార్ రెడ్డి ,బుచ్చన్న ,ప్రహ్లాద్, చెన్నయ్య మైనార్టీలు పాల్గొన్నారు.

మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలి

- జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్



పెబ్బేరు : బీజేపీ మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎం.డీ జబ్బార్ పిలుపునిచ్చారు. సోమవారం కమ్యూ నిస్టు పార్టీ (మార్క్సిస్టు) సీపీఎం పెబ్బేరు మండల ముఖ్య కార్యకర్తల సమావేశం బీసీ కాలనీలోని సీఐ టీయూ, హమాలీ కార్యాలయంలో సీపీఎం మాజీ ఎంపీటీసీ బాలయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమా వేశానికి సీపీఎం జిల్లా కార్యదర్శి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మతో న్మాదం పేరుతో అరాచకాలు సృష్టిస్తుందని విమ ర్శించారు. భారతదేశంలో ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ఆదాని, అంబానీ కార్పొరేట్ కంపెనీలకు అప్పచెప్పు తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బ్యాంకింగ్ , ఇన్సూరెన్స్ రంగాలను కూడా కారు చౌకగా కార్పొరేట్ కంపెనీ యజమానులకు అప్పణంగా అప్పజెప్పు తున్నారన్నారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగా లు ఇస్తామని, ఉద్యోగాలు ఇవ్వకుండా నిరాశ పరుస్తు న్నారని అన్నారు. మతోన్మాదం పేరుతో భారత దేశాన్ని విచ్ఛిన్నం చేస్తున్నారని, మతోన్మాద విధానా లకు వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమించాలని పిలుపు నిచ్చారు.అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగాన్ని మనువాద సంస్కృతిని ముందుకు తేవాలని ప్రయ త్నం చేస్తుందని, మనువాదాన్ని వ్యతిరేకంగా పోరా టాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బాల్ రెడ్డి, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు మండ్ల రాజు, మండల నాయకులు పెద్దఖాజా, భాస్కర్, ఖాజా హుస్సేన్ , రవి, ఊశన్న, లక్ష్మన్న పాల్గొన్నారు.

రేపు మానసిక ఆరోగ్య వైద్య శిబిరం

వీపనగండ్ల : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం ఉమ్మడి మండల చిన్నంబాయ్, వీపనగండ్ల గ్రామాలలోని ప్రజలకు మానసిక ఆరోగ్య వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు మండల వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తీవ్ర మానసిక ఒత్తిడి, మానసిక ఆందోళన, తనలో తాను, మాట్లాడుకోవడం పిచ్చిగా మాట్లాడడం లాంటి అనుమానిత లక్షణాలున్న వారిని మానసిక ఆరోగ్య వైద్య శిబిరానికి తీసుకురావాలని ఆయన కోరారు.

వనపర్తిలోనే దరఖాస్తులు

వనపర్తి రూరల్ : హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ రామంతపూర్లో 1వ తరగతి జరిగే ప్రవేశానికి దరఖాస్తులు జిల్లా షెడ్యూల్డ్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో 17 /4 2003 నుంచి పొందవచ్చని జిల్లా షెడ్యూల్డ్ అభివృద్ధి అధికారి నుషిత తెలిపారు. దరఖాస్తుల స్వీకరణ చివరి తేదీ 1/5 / 2023 వరకు ఉంటుందని, దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు 4/ 5 /23/న కలెక్టర్ కార్యాలయం ఐడీఓసీ మీటింగ్ హాల్లో నిర్వహిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు.

కొనసాగుతున్న పారిశుద్ధ్య పనులు



ఆత్మకూరు : పట్టణంలో సోమవారం కలెక్టర్ తేజస్ నంద లాల్ పవర్, ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకూ.. ప్రత్యేక పారి శు ద్ధ్య పనులు కొనసాగుతున్నాయి.అందులో భాగంగా సోమవారం నాలుగో వా ర్డ్లో కాల్వల పూడికి తీయడం, శుభ్రం చేయడం వంటి పనులు నిర్వహి ం చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ గాయత్రి రవికుమార్, వైస్ చైర్మన్ విజయభాస్కర్రెడ్డి,కమీషనర్ రమేష్, కౌన్సిలర్ మహేశ్వరి, బీ ఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్ యాదవ్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం



ఆత్మకూరు : అమరచింత పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలో శబరి నాథ్ గౌడ్, అక్షయ జ్ఞాపకార్థం కమలాకర్ గౌడ్, పురుషోత్తంగౌడ్ ఆధ్వ ర్యంలో సోమవారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని మున్సిపల్ చైర్పర్సన్ మంగమ్మ నాగభూషణం గౌడ్, ఎస్సై శివ నాగేశ్వర్ నా యుడు, ఆత్మకూరు మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్. ఏ. రాజు, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏటా వేసవిలో ప్రజల దాహార్తిని తీరుస్తున్న నిర్వాహకులను అభినందించారు.

వ్యక్తిపై కుక్కల దాడి

ఆత్మకూరు : అమరచింత పట్టణ కేంద్రంలో సోమవారం కల్లు దుఖాణం సమీపంలో కుమ్మరి వెంకటయ్యపై కుక్కలు దాడి చేసి అరికాలు, పిక్కలకు కాటువేశాయి. చికిత్స నిమిత్తం ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందారు.ఇప్పటికైనా మునిసిపాలిటీ అధికారులు స్పందించాలని, వీధి కుక్కలు పలు కాలనీలలో రెచ్చిపోతున్నాయని ,ప్రతిరోజు ఎక్కడో ఒకచోట చిన్న ,పెద్ద తేడా లేకుండా కుక్కలు వెంబడిస్తు కాటు వేస్తున్నాయని పట్టణ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.కుక్కలను నియంత్రించాలని స్థానికులు కోరుతున్నారు.

డ్రైనేజీ మరమ్మతులు చేపట్టాలి

ఆత్మకూర్ : అమర్ చింత మునిసిపాలిటీ కేంద్రంలో మూడో వార్డు లోని డ్రైనేజీకి మరమ్మతులు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహా కార్యదర్శి కే రాఘవ పేర్కొన్నారు. సోమవారం అమరచింత పట్టణంలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మా ట్లాడుతూ మూడోవార్డులో కూలిపోయిన డ్రైనేజీలో రాళ్ల పడటం వల్ల డ్రైనే జీలోనే మురుగు ముందుకు వెళ్లకుండా ఆగిపోయిందని, అదేవిధంగా దు ర్వాసనతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే మునిసిపల్ అధికారులు స్పందించి కాలువ మరమ్మతులు చేపట్టాలని కోరారు.



పెండింగ్ సమస్యలను పరిష్కరించాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుటాంజనేయులు



వనపర్తి : దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న ఐకెపి వివోఏల సమస్యలను వెంటనే పరిష్క రించాలని జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఐకేపీ వీవోఏ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా సోమవారం నిరవధిక సమ్మె ప్రారంభమైంది. ఇం దులో భాగంగా వనపర్తి మహిళా సమాఖ్య కార్యా లయం ఎదుట వనపర్తి మండలం ఐకేపీ వీవోఏ ఉద్యోగులు సమ్మె ప్రారంభించారు. ఈ సమ్మెకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న పుట్ట ఆంజనేయులు మాట్లాడుతూ దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న ఐకేపీ వీవోఏల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. 2023 ఏప్రిల్ 3 నుంచి 16 వరకు ఆన్లైన్ పనులు బంద్చేశామని చెప్పారు. ఏప్రిల్ 17 నుంచి రాష్ట్రవ్యాప్తంగా వీ.ఓ.ఏలు సమ్మె నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వానికి ముందే సమ్మె నోటీసు ద్వారా ప్రభు త్వానికి తెలియజేశామన్నారు. టోకెన్ సమ్మె చేసిన ఇంతవరకు ఎలాంటి వేతనాలు పెంచలేదన్నారు. తొమ్మిది డిమాండ్ల సాధన కోసం ఈ సమ్మె జరు గుతున్నదని పేర్కొన్నారు. ఐకేపీ వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించా లన్నారు. కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని, 10 లక్షల సాధారణ బీమా, ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలన్నారు. సెర్ప్ నుంచి ఐడీ కార్డులు ఇవ్వాలని ,గ్రామ సంఘం గ్రేడింగ్ తో సంబంధం లేకుండా ప్రతినెలా వేతనాలు వీవోఏలకు వ్యక్తిగత ఖాతాలకు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికీ ఏడు నెలలుగా బకాయి ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. వీవోఏ లు పైన మహిళా సంఘాల ఒత్తిడి ఎక్కువగా ఉన్నందున ఎస్.హెచ్. జీలకు వీఎల్ఆర్ అభయాస్తం డబ్బులు చెల్లించాలన్నారు. ఎస్ హెచ్ జీ, లైవ్ మీటింగ్ రద్దు చేయాలని, సీసీలు గా ప్రమోషన్ ఇవ్వాలన్నారు. సమస్యల సాధన కోసం నిరవదిక సమ్మె కొన సాగిస్తామన్నారు. సమ్మె విజయంతానికి వీవోఏ లందరూ ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఇప్పటికైనా ప్రభుత్వం దిగివచ్చి సమస్యలు పరి ష్కరించి సమ్మెను విరమింపజేయాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ, ఐకేపీ వీవోఏ ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడు దేవేందర్, మండల కార్యదర్శి కవిత, కోశాధికారి చందు ,నాయకులు హేమలత, బాలీశ్వరమ్మ ,భరత్ తదితరులు పాల్గొన్నారు.

సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలి

కొత్తకోట : వీవోఏ లను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని, ఉద్యోగ భద్రత కల్పించి కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా ఉపా ధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ డిమాండ్ చేశారు. సోమ వారం మదనపురం మండల కేంద్రంలో వీవో ఏల సమ్మె నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ సెర్ప్ నుంచి వీఓఏలకు ఐడీ కార్డులు ఇ వ్వాలని, అర్హులైన వీవోఏలను సీసీలుగా ప్రమోషన్లు కల్పించాలన్నారు. రూ.10 లక్షలు సాధారణ బీమా, ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో మన్యం, నారాయణ, జమ్మన్న, ముని కుమార్, రాజశేఖర్, అలివేల, జయమ్మ, శ్రీలత, అ రుణ, సువర్ణ, రాజేశ్వరి, శ్రీలత, స్వప్న, పద్మ క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

సమ్మె ప్రారంభం..

ఆత్మకూరు : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఐకేపీ వీవోఏల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మె ప్రారంభించారు. అందులో భాగంగా అమర చింత మండల కేంద్రంలోని ఐకేపీ ఆఫీసు ఎదుట సమ్మె ప్రారంభించినట్లు సీఐటీయూ జిల్లా సహాయ కార్య దర్శి ఆర్.ఎన్. రమేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐకేపీలో సమస్యలు బీఆర్ఎస్ ప్రభుత్వం చర్చల పేరిట కాలయాపన చేస్తూ.. డిమాండ్లను నెరవేర్చ కుండా కార్మికుల జీవితాలతో చెలగాటమాడుతుందని అన్నారు. ఐకేపీ ఉద్యోగులను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి, ఉద్యోగ భద్రత కల్పిం చాలని అన్నారు. గ్రామ సంఘం గ్రేడింగ్ తో సం బంధం లేకుండా వీవోఏలకు ప్రతినెల వారి వ్యక్తిగత బ్యాంకు ఖాతా లో వేతనాలు వేయాలని, సెర్ప్ నుంచి గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా జిల్లా నాయకులు ఏ బుచన్న, వీ. ఓ.ఏ, నాయకులు పావని, రంగన్న, రాధా తదితరులు పాల్గొన్నారు.





చోరీకి గురైన ఫోన్లను గుర్తించేందుకు సేర్ యాప్

వనపర్తి రూరల్: చోరీకి గురైనటువంటి మొబైల్ ఫోన్ లను గుర్తించేందుకు సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ అనే కొత్త యాప్ ద్వారా పట్టుకోవచ్చని అడిషనల్ ఎస్పీ షాకీర్ హుస్సేన్ తెలిపారు. సోమవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఎస్పీ రక్షితకే మూర్తి ఆదేశానుసారం పోలీస్ శాఖలో పనిచేస్తున్న రైటర్లకు రిసెప్షనిస్టలకు ఈ యాప్ ఐ ఇన్స్పెక్టర్ శ్రీనివాసచారి ఐటి కోడ్ హెడ్ కానిస్టేబుల్ గోవింద్ శిక్షణ ఇచ్చారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ అప్లికేషన్ ముఖ్యంగా మొబైల్ ఫోన్ పోయినప్పుడు ఫోన్ను పట్టుకోడానికి చాలా ఉపయోగపడుతుందన్నారు. ఫోన్ చోరీకి గురైతే www.ceir.gov.in వెబ్సైట్లో లాగిన్ కావాలని అందులో రిక్వెస్ట్ ఫర్ బ్లాకింగ్ లాస్ట్/స్టూడెంట్ మొబైల్ లింక్ కనబడుతుందని దానిపై క్లిక్ చేయాలని అన్నారు. పోయినటువంటి చరవాణిలోని నెంబర్లు కంపెనీ పేరు మోడల్ కొన్న బిల్లు అప్లోడ్ చేయాలని మొబైల్ ఏ రోజు ఎక్కడ పోయిందో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన వివరాలు నమోదు చేయాలని చివర్లో వినియోగదారుడు పేరు చిరునామా గుర్తింపు కార్డు ఈమెయిల్ ఐడీ ఇవ్వాలని ఓటీపీ కోసం మరో చరవాణి నెంబర్ ఇవ్వాలని , ఆ తర్వాత ఐడీ నెంబర్ వస్తుందని సంబంధిత ఐడీ ఫోన్ స్టేటస్ లో తెలుసు కోవచ్చని మొబైల్ ఏ కంపెనీ అయినా సీఈఐఆర్ విధానం ద్వారా ఫోన్ పని చేయకుండా చేస్తుందని ఫోన్ దొరికిన తర్వాత వినియోగదారుడు అదే వెబ్సైట్లోకి వెళ్లి అన్ బ్లాక్ ఫోన్ మొబైల్ అని లింక్ పై క్లిక్ చేయాలని ఐడీ నమోదు చేయగానే ఫోన్ అన్ బ్లాక్ అవుతుందన్నారు. డీఎస్పీ ఆనంద రెడ్డి , కొత్తకోట సీఐ శ్రీనివాస్ రెడ్డి, ఎస్సై జయన్న , ఐటీ కోర్ టీం సభ్యులు , ఎస్ఐలు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి

కందనూలు : ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ సభావట్ మోతిలాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వివిధ శాఖల సమస్యల పరిష్కారం పై వచ్చిన 27 ఫిర్యాదులను అదనపు కలెక్టర్ స్వీకరించారు. వచ్చిన ఫిర్యాదును వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో డీఆర్డీఏ పీడీ నర్సింగరావు, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి భూపాల్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కందనూలు : సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని పలు ప్రాంతాల నుండి 07 మంది ఫిర్యాదు దారులు వచ్చాయని జిల్లా ఎస్పీ కె మనోహర్ తెలిపారు. స్వయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకుని సంబంధిత పోలీసు అధికారులకు ఫిర్యాదుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఎస్పీ ఆదేశించారు.



విద్యార్థులకు డ్రెస్సులు పంపిణీ..

వెల్దండ : వెల్దండ మండల కేంద్రంలోని ఎంఆర్‌సి ప్రాథమిక పాఠశాల లో సుమారు 200 మంది విద్యార్థులకు ఉచితంగా క్రీడా దుస్తువులను ట్రస్ట్ సభ్యులు పూరి రమేష్, చితరంజన్ దాస్‌లు అందజేశారు.కార్యక్రమంలో పాఠశాల ఉపా ధ్యాయులు ప్రసన్న, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనాథ్, సంగీత, పర్వతాలు, నాజీయ పాల్గొన్నారు

లింగోటంలో కంటి వెలుగు

నవ తెలంగాణ - అచంపేట్ రూరల్



అచ్చంపేట డివిజన్ పరిధిలో లింగోటం గ్రామ పంచాయతీ నందు సోమవారం కంటి వెలుగు పరీక్ష కేంద్రాన్ని గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి సీపీడీఓ దమయంతి మరియు డిఎల్‌పిఓ అచ్చంపేట సంయుక్తంగా ప్రారంభించారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని గ్రామస్తులందరూ 18 సంవత్సరాల పైబడిన వారందరూ కంటే పరీక్షలు చేయించుకోవాల్సిందిగా అవగాహన కలిపించారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ మషన్న, మాజీ సర్పంచ్ గోపాల్ , పంచాయతీ కార్యదర్శి అరుణ, మెడికల్ ఆఫీసర్, వైద్య సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు

అర్హులైన వారికే డబుల్ బెడ్రూం ఇండ్లు ఇవ్వాలి

నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్

అచ్చంపేటలో డబల్ బెడ్ రూంలు ఇండ్లు గతంలో పత్రాలు ఇచ్చిన అర్హులైన వారికి ఇవ్వాలి అని మాజీ ఎమ్మెల్యే డీసీసీ అధ్యక్షులు డాక్టర్ సి వంశీకృష్ణ అచ్చంపేట ఆర్డిఓ పాండు నాయక్‌ను కోరారు. సోమవారం అచ్చంపేట ఆర్డిఓ కార్యాలయంలో ఆర్డిఓ పాండు నాయక్ ను, తహసీల్దార్ కృష్ణయ్య ను కలిసి అచ్చంపేటలో విచారణ జరిపారు. డబల్ బెడ్ రూం ఇండ్లు పార్టీలకు సంబంధాలు మరియు కులం, మతం బేదం లేకుండా బీదవారికి మాత్రమే నాణ్యమైన ఇండ్లు ఇవ్వాలి అని కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ తో ఫోన్లులో మాట్లాడరు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గౌరీ శంకర్ మరియు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నాయకులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి పెద్దపీట..

నవ తెలంగాణ- వెల్దండ

రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి అవసరమైన నిధులు విడుదల చేసి పెద్దపీట వేస్తుందని కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు.సోమవారం మండల పరిధిలోని చెర్కూర్ గ్రామానికి సీసీ రోడ్డు నిర్మాణానికి రూ. 8.50 లక్షల మంజూరు పత్రాన్ని ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ గ్రామస్తులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామాలల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కార్యకర్తలు పనిచేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో వెల్దండ జెడ్పీటీసీ విజితా రెడ్డి,ఉప సర్పంచ్ నర్సింహ్మ ముదిరాజ్ , మాజీ ఎంపీటీసీ భీమయ్య గౌడ్ , మైసయ్య , ఎండి ఆలీ , కొండల్ , మాజీ వైస్ ఎంపీపీ వెంకటయ్య గౌడ్ పాల్గొన్నారు.

గ్రామ గ్రామాన కొనసాగుతున్న ఐక్యత సేవలు



వెల్దండ : గ్రామ గ్రామాన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి రాఘ వేందర్ రెడ్డి సహకారంతో ఐక్యత సేవలు కొనసాగు తున్నయని ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సుంకిరెడ్డి వం ప్రసాద్ రెడ్డి అన్నారు. ఉమ్మడి వెల్దండ మండల పరిధిలోని శేరిఅప్పరెడ్డిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని పడమటి తండా దేవాలయ అభివృద్ధికి గతంలో ఐక్యత పౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘ వేందర్ రెడ్డి అన్ని విధాల సహకరిస్తానని హామీ ఇచ్చారని హామీలో భాగంగా సోమవారం , ఎగ్జిక్యూటివ్ మెంబర్ వరప్రసాద్ రెడ్డి ఆలయ నిర్వాహకులకు చైర్మన్ రాఘవేందర్ రెడ్డి అందించిన రూ.50 వేల ను ఆలయ నిర్వాహకులకు అందించారు. ఈ కార్యక్రమంలో కొర్ర మణిపాల్ , గోపాల్ సింగ్, మాజీ సర్పంచ్ సోమ్లా నాయక్, గోపి, సురేష్, కుమారస్వామి ఉన్నారు.

ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్మీడియట్ పరీక్షలను సజావుగా నిర్వహించాలి

కందనూలు : ఏప్రిల్ 25వ తేదీ నుండి తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించే ఎస్ఎస్సి, ఇంటర్మీడియట్ పరీక్షల్ని సజావుగా నిర్వహించాలని నాగర్ కర్నూలు జిల్లాడిఈఓ డా. గోవిందరాజులు అధికారులను ఆదేశించారు. సోమవారం నాగర్ కర్నూలు పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో సి ఎస్ డి వో లు, స్టేషన్ కస్టోడియన్ లతో సమావేశం నిర్వహించారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని రెవెన్యూ డివిజన్ కేంద్రాలైన అచ్చంపేట, కొల్లాపూర్‌బీ కల్వకుర్తి కేంద్రాల్లో ఒక్కో పరీక్ష కేంద్రంగా మొత్తం 4 పరీక్ష కేంద్రాలు పదవ తరగతికి అలాగే 4 సెంటర్లను ఇంటర్మీడియట్ కు కేటాయించామన్నారు. . ఈ పరీక్షలు ఈనెల 25వ తేదీ నుండి మే 4వ తేదీ వరకు ఉదయం 9:00 గంటలనుండి 12:00 గంటల వరకు మధ్యాహ్నము 2:00 గంటల నుండి 5:00 గంటల వరకు నిర్వహించబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ నాగరాజ్, ప్రభుత్వ పరీక్షల నిర్వహణ అధికారి రాజశేఖర్ రావు, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి సిఎస్, డివోలు తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కులందజేత

కల్వకుర్తి టౌన్ : కల్వకుర్తి మండల పరిధిలోని వివిధ గ్రామాల లబ్ధి



దారులకు మంజూరైన సీఎం సహాయనిధి చెక్కులను పట్టణం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో సోమవారం లబ్ధిదారులకు ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అందజేశారు. రఘుపతి పేట గ్రామానికి చెందిన వెంకటేష్ కు మంజూరు అయిన 24000 చెక్కు అందజేశారు. పంజుగుల గ్రామానికి చెందిన దీపకు మంజూరైన సీఎం సహాయనిధి చెక్కు అందజేశారు. నీల కు మంజూరైన 16000 చెక్కు అందజేశారు. నాను కు మంజూరైన 25 వేల చెక్కు అందజేశారు. జెపి నగర్ రాజేశ్వరి కి మంజూరైన 24 వేల చెక్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మనోహర, వైస్ ఎంపీపీ గోవర్ధన్, మున్సిపల్ చైర్మన్ సత్యం పలువురు ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

కొల్లాపూర్ : కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. సోమవారం గెస్ట్ హౌస్‌లో పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి కండువాలు వేసి స్వాగతించారు.ఈ కార్యక్రమంలో ప్రస్తుత మాజీ ప్రజాప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజల సంక్షేమానికి బీఆర్ఎస్ కట్టుబడి ఉంది

నవతెలంగాణ -కొల్లాపూర్

ఎస్సీ సామాజిక వర్గ ప్రజల సంక్షేమానికి బీఅర్ఎస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది.ఎమ్మెల్యే భీరం హర్షవర్ధన్ రెడ్డి సోమవారం కే ఎల్ ఐ గెస్ట్ హౌస్ లో ఎస్సీ సోదరుల ఆర్థిక స్వావలంబన కు ముఖ్యమంత్రి కేసీఆర్ దళిత బంధు పథకం తెచ్చి,దళిత సోదరుల జీవితాల్లో వెలుగులు నింపారని ఎమ్మెల్యే అన్నారు.ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మంజూరు అయిన 100 శాతం సబ్సిడీ డీడీ లను సిరువటి వెంకటమ్మ 90 వేలు కళ్యాణం మన్యం 50 వేలు దుదుర్కొల ఈదన్న 50 వేల రూపాయలు లబ్ధిదారులకు నేరుగా అందజేశారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,కౌన్సిలర్ లు,మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు

మృతుని కుటుంబాన్ని పరామర్శ..

నవతెలంగాణ- వెల్దండ

చౌదరిపల్లి గ్రామానికి చెందిన గొడుగు వెంకటయ్య అనారోగ్యం తో ఆదివారం మృతి చెందారు.సమాచారం తెలుసుకున్న సింగిల్ విండో డైరెక్టర్ నాగులు నాయక్ బాదిత కుటుంబాన్ని పరామర్శించి వెంకయ్య పార్థదేహానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. నాగులు నాయక్ వెంట నాయకులు బల్ లక్ష్మయ్య ,మాధవరెడ్డి, బర్కం గణేష్, ధర్మ నాయక్, బాబురావు , తిరుపతయ్య , వెంకటయ్య , నాయకులు తదితరులు ఉన్నారు.

రెండో విడత గొర్రెల పంపిణీకి టెండర్లు పూర్తి

• జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్



నవతెలంగాణ- కందనూలు

నాగర్ కర్నూల్ జిల్లాలోని గొల్ల కురుమ లబ్దిదారులకు రెండో విడుత గొర్రెల పంపిణీకీ అవసరమైన రవాణా ఓపెన్ టెండర్లను సోమవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పరిశీలించారు. టెండర్ల ప్రక్రియను జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్, అదనపు కలెక్టర్ మోతిలాల్ కమిటీ సభ్యులతో కలిసి నిర్వహించారు. నాగర్ కర్నూలు జిల్లాలో 19,762 మంది లబ్దిదారులకు ఒక్కో లబ్దిదారునికి 21 గొర్రెల చొప్పున మొత్తం 4,15002 గొర్రెలను వివిధ రాష్ట్రాల నుండి నాగర్ కర్నూల్ జిల్లాకు తరలించేందుకు వాహనాల కోసం రవాణా టెండర్ల ప్రక్రియను పూర్తి చేసినట్లు కలెక్టర్ తెలిపారు. టెండర్ ప్రక్రియలో ఐదు మంది పాల్గొన్నట్లు కలెక్టర్ తెలిపారు. అత్యల్పంగా వనపర్తికి చెందిన కే చంద్రయ్య ఒక్కో గొర్రెకు ఒక కిలోమీటర్ కు 48 పైసల చొప్పున జిల్లాకు తరలించేందుకు టెండర్ ఖరారు చేసినట్లు ఆయన తెలిపారు. టెండర్ నియమ నిబంధనకు లోబడి అర్హత కలిగి, ఒక్కో గొర్రెకు కిలోమీటరుకు అత్యల్పంగా 48 పైసలకు రవాణా చేసేందుకు అంగీకరించిన టెండర్దారుడికి టెండర్ కట్టబెట్టారు. టెండర్ నిబంధనల ప్రకారమే రవాణా చేయాలని నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే బ్లాక్ లిస్టులో ఉంచుతామని కలెక్టర్ ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రమేష్, జిల్లా అధికారులు కమిటీ సభ్యులు డిఆర్డీఏ పీడీ నరసింగరావు, నాగర్ కర్నూల్ జిల్లా ఇంచార్జి ఆర్డీవో సాయి శృతి, జిల్లా మత్స్యశాఖ అధికారి డాక్టర్ లక్ష్మప్ప, జిల్లా కో-ఆపరేటివ్ అధికారి పత్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

తాగు నీటి సమస్య లేకుండా చూడాలి : కలెక్టర్

నవతెలంగాణ- కందనూలు

జిల్లాలోని మున్సిపాలిటిలు కానీ ఏ ఒక్క హబీటేషన్ లో తాగు నీటి సమస్య లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం కలెక్టర్ ఛాంబర్ లో మిషన్ భగీరథ, గ్రిడ్,ఇంట్రా అధికారులు, జిల్లా పంచాయతీ అధికారితో తాగునీటి సమస్యల పై సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని ఏ ఏ హబీటేషన్లలో తాగు నీటి సమస్య లేదా అసంతృప్తి ఉన్నదో గ్రామ పంచాయతీ సర్పంచుల నుండి ఇప్పటికే సేకరించిన నివేదిక ఆధారంగా ఒక్కో మండలం వారిగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చిన్న చిన్న రిపేర్లు, లీకేజీల కారణంగా తాగు నీటి సమస్య రావద్దని వాటిని వెంటనే పరిష్కరించాలని మిషన్ భగీరథ ఏ.ఈ లను ఆదేశించారు. మిగిలిన సమస్యలు ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణం, పైప్ లైన్ మార్చాల్సి రావడం, హెడ్ ప్రాబ్లమ్ వల్ల సంపూ ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. విద్యుత్ సమస్య వల్ల ట్యాంక్ నింపలేకపోవడం వంటి సమస్యలు ఉంటే ఇంట్రా ఎస్.ఈ ద్వారా ప్రతిపాదనకు పంపించాలని ఆదేశించారు. ఎట్టి పరిస్థితిలో తాగునీటి సమస్య ఉండటానికి వీలు లేదని యుద్ధప్రాతిపదికన సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆదనవు కలెక్టర్ మను చౌదరి, ఎస్.ఈ.ఆర్.డబ్ల్యూ, ఎస్.కె. వెంకటరమణ, ఈఈ.గ్రిడ్, సుధాకర్ సింగ్, ఇంట్రా ఈ.ఈ శ్రీధర్, డీపీఓ కృష్ణ, డీఈలు, ఏఈ లు తదితరులు పాల్గొన్నారు.

దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతున్న మోడి ప్రభుత్వం : సీపీఐ

నవతెలంగాణ -తెలకపల్లి



దేశ సంపదను ప్రైవేట్ కార్పొరేట్ శక్తులకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం దోచిపెడుతుందని సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కే నారాయణ అన్నారు సోమవారం నాగర్ కర్నూలు జిల్లా తెలకపల్లి మండలంలో" బిజెపి హటావో దేశ్ కి బచావో" పేరుతో సిపిఐ జాతీయ సమితి ఆధ్వర్యంలో ఇంటింటికి సిపిఐ నినాదంతో చేపట్టిన పాదయాత్రను తెలకపల్లి మండల కేంద్రంలోని నెహ్రూ చౌరస్తాలో జాతీయ కార్యదర్శి డాక్టర్ కే నారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలవల్లే దేశ ఆర్థిక వ్యవస్థ విచ్ఛిన్నమైందని దేశ సంపదను మొత్తం కార్పొరేట్ వ్యక్తులకు మోడి దారతత్వం చేస్తున్నాడని ఆరోపించారు. దేశానికి బిజెపి తో పెద్ద ప్రమాదం పొంచి ఉందని అన్నారు. బిజెపి అధికారంలోకి రాకముందు 410 రూపాయలు ఉన్న వంట గ్యాస్ సిలిండర్ ధర మోడీ గడ్డం పెరిగినంతగా పెరిగి ప్రస్తుతం ప్రస్తుతం 1220 రూపాయలకు చేరుకుందని అన్నారు. అంతర్జాతీయంగా గ్యాస్ ధరలు తగ్గుతుంటే మనదేశంలో ఉన్న గ్యాస్ నిల్వలను బడా పెట్టుబడిదారీ కంపెనీలకు అమ్ముకొని ధరలు పెంచుతున్నారని ఆయన ఆరోపించారు ధరల పెరుగుదలకు కేంద్ర బిజెపి ప్రభుత్వం నిర్వాకమే కారణం అన్నారు. సంపన్నులకు ధరలు తగ్గించి సామాన్యులు వాడే వస్తువుల ధరలను పెంచారని ఆరోపించారు. ఉపాధి హామీ పథకం ఈ దేశంలో అమలు పరచడానికి ఉభయ కమ్యూనిస్టు పార్టీలు ఎన్నోపోరాటల ద్వారా అమల్లోకి తీసుకొచ్చిన ఉపాధి హామీ పథకానికి ప్రస్తుత మోడీ ప్రభుత్వం నిధులను కుదించి ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చే ప్రయత్నం పాలక ప్రభుత్వం చేస్తుందని వారు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి బాల్ నరసింహ , జిల్లా .రాష్ట్ర .నాయకులు ఆనంద్ జీ ,వెంకటయ్య ఫయాజ్ ,కేశవులు గౌడ్ ,టి నర్సింహ బాలమురళీకృష్ణ, వేనేపల్లి రవీందర్, శంకర్ గౌడ్, శివశంకర్, ప్రేమ్ కుమార్ దేశమోనిఅంజీ , మండల నాయకులు పాల్గొన్నారు

ఐకేపీ, వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలి: సీఐటీయూ

నవతెలంగాణ- కందనూలు



ఐకేపీ వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పొదిల రామయ్యఅన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని మొదటి రోజు గాంధీ పార్కులో సమ్మె ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పొదిల రామయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఐకేపీ వివోఏలను సెర్ప్ ఉద్యోగాలుగా గుర్తిం చాలన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు సుమతి, సుగుణ, కృష్ణవేణి, అఖిల, చందన, రుకుంబి, ధర్మయ్య మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

బిజినపల్లి : మండల (ఇందిరా క్రాంతి పథకం) వివో ఏ (విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్) ల సమస్యల పరిష్కరించాలని బిజినేపల్లి మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో నిరవధిక సమ్మెను ప్రారంభించారు కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు వివో ఏ సంఘం గౌరవ అధక్షులు బోనాసి సుధాకర్ ,వివో ఏ మండల అధ్యక్షురాలు అనిత ,వర్కింగ్ ప్రెసిడెంట్ ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ బేగం ,శశిరేఖ, రాధా, అనిత రామకృష్ణ,రామచందర్ ,ఎల్లా స్వామి,రాజు ,ముని స్వామి, విజయ, రాజేశ్వరి పాల్గొన్నారు.

తాదూరు : వీవో ఏ ల వేతనాలువివో ఏ లను సేర్పు ఉద్యోగులుగా గుర్తించాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి జి అశోక్ డిమాండ్ చేశారు. సోమవారం తాదూరు మండల కేంద్రంలో నిరవధిక సమ్మెను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జులేఖ ,వెంకటస్వామి,జ్యోత్స్న,స్వప్న,సురేఖ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు

వెల్దండ : వెల్దండ మండల కేంద్రంలో ఐకెపి లో విఓఏలుగా పనిచేస్తున్న కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సిఐటియు , వీఓఏల ఆధ్వర్యంలో సోమవారం నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ కార్యక్రమంలో వీఓఏ జిల్లా నాయకులు మణి పాల్ నాయక్, శ్రీను నాయక్ , విఓఏ ల మండల అధ్యక్షురాలు జంగమ్మ , ప్రధాన కార్యదర్శి వసంత, కోశాధికారి వనిత, అల్లాజి, రాజు, సందీప్ ,శేఖర్ ,రవి ,చంద్రశేఖర్,లక్ష్మయ్య , శ్రీశైలం,అలివెల, లలిత, జ్యోతి,పద్మ , సుమలత, సాయి ప్రసన్న లక్ష్మి ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాజిపేట : ఐకెపి విఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని వీఓఏల సంఘం జిల్లా అధ్యక్షురాలు, రాష్ట్ర కోశాధికారి సుమల అన్నారు. మండల కేంద్రంలో సోమవారం నిరవధిక సమ్మె నిర్వహించారు. టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు బోజరాజు పవన్ బీసీ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు మెట్టు కాడి శ్రీనివాసులు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు సుమలత ,మహిళా సంఘ సభ్యులు, కళావతి, జ్యోతి, యాదమ్మ ,ఇందిరా, అరుణ, సువర్ణ, సుజాత ,శ్రీను, కళ్యాణ్, సుజాత మౌనిక, నాగమణి తదితరులు వున్నారు.


రాష్ట్ర ఒలంపియాడ్ లో విద్యార్థులకు ప్రతిభ

నవతెలంగాణ- తెలకపల్లి



మండల కేంద్రానికి చెందిన శాంతినికేతన్ విద్యార్థులు అత్యంత ప్రతిభ చాటి సివి రామన్ రాష్ట్ర ఒలంపియాడ్ ల్లో జిల్లాస్థాయి మొదటి రెండవ ర్యాంకులను సాధించిన విద్యార్థులకు సోమవారం హైదరాబాద్ రవీంద్ర భారతి లో జరిగిన సివి రామన్ యంగ్ జీనియస్ అవార్డులను సుప్రీంకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి ఎస్ వి రమణ, ప్రముఖ సినీ హీరో పుస్తక రచయిత అడవి బాపి రాజు మనవడు అయినా అడవి శేషులు అవార్డులను అందజేసినట్లు పాఠశాల కరస్పాండెంట్ సురేందర్రావు బుధవారం రాత్రి తెలిపారు.9వ తరగతికి చెందిన శ్రీ వర్షిని జిల్లాస్థాయి మొదటి ర్యాంకు, ఎనిమిదో తరగతికి చెందిన ప్రపుణ్య జిల్లా సాయి రెండు ర్యాంకులు కైవసం చేసుకున్నట్లు వారు తెలిపారు ర్యాంకులు సాధించి అవార్డులను అందుకున్న విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ సురేందర్ రావు, డైరెక్టర్ బాలమణి బచ్చన్న, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు అభినందించారు.

దళిత బంధు దళితులందరికీ ఇవ్వాలి : కేవీపీఎస్



తిమ్మాజిపేట : దళిత బంధు దళితులందరికీ ఇవ్వాలని కేవీపీఎస్ జిల్లా నాయకులు కురుమేటి వెంకటయ్య అన్నారు. మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన చేశారు. తెలియజేస్తూ దళితులపై దాడులు దౌర్జన్యాలు హరికట్టాలని సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకొని పెంట్లవెల్లి మండలం జేటిపోల్ గ్రామంలో ప్రారంభమై పెంట్లవెల్లి కొల్లాపూర్ కోడేరు పెద్దకొత్తపల్లి లింగాల ఉప్పునుంతల బలుమూరు అచ్చంపేట వంగూరు చారగొండ వెల్దండ ఉరుకొండ తెలకపల్లి తాడూరు నుండి తిమ్మాజీపేట మండలానికి చేరుకున్నది. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటికాశన్న రాష్ట్ర కమిటీ సభ్యులు హనుమంతు బోల్లే జగన్ బంతిని రాజు ఏ కాశన్న మహేష్ తదితరులు పాల్గొన్నారు

బిజినపల్లి : మండల కేంద్రంలో కేవీపీఎస్ నాయకులు బైక్ ర్యాలీ అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన చేశారు. పెంట్లవెల్లి మండలం జెట్ పుల్ గ్రామంలో ప్రారంభమై పెంట్లవెల్లి కొల్లాపూర్ కోడేరు పెద్దకొత్తపల్లి లింగాల ఉప్పునుంతల బలుమూరు అచ్చంపేట వంగూరు చారగొండ వెల్దండ ,ఉరుకొండ . తెలకపల్లి తాడూరు తిమ్మాజిపేట బిజినపల్లి మండలానికి చేరుకున్నది. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా నాయకులు సూర్య పాక హనుమంతు,గ్రామ పంచాయతీ వర్కర్స్ సిఐటియు జిల్లా అధ్యక్షులు బత్తుల వెంకటేష్ జిల్లా అధ్యక్షులు అంతటికాశన్న రాష్ట్ర కమిటీ సభ్యులు హనుమంతు బోల్లే జగన్ బంతిని రాజు ఏ కాశన్న మహేష్. పాల్గొన్నారు.

తాడూర్ : భారత రాజ్యాంగాన్ని కాపాడుకుంటాం దళితులపై దాడులను అరికట్టాలి దళిత బంధు పథకాన్ని రాజకీయాల అతితంగా దళిత బంధు పథకాన్ని జిల్లా కలెక్టర్ లబ్ధిదారుల ఎంపిక చేయాలని కేవీపీవిఎస్ జిల్లా అధ్యక్షులు అంతటికాశన్న అన్నారు. తాడూర్ మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం ముందు కేవీపీఎస్ బైక్ ర్యాలీ అనంతరం ధర్నా నిర్వహించారు. తహల్దార్ కార్తీక్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కేవీపీఎస్ ఉపాధ్యక్షులు హనుమంతు, బెల్లె జగన్ , రాజు, మహేష్ , కాశన్న తదితరులు పాల్గొన్నారు

తెలకపల్లి : ఏప్రిల్ మాసం మహనీయుల పండుగ మాంసంగా ప్రకటించి ప్రజా సమస్యల పరిష్కారం కోసం బైక్ యాత్రలు నిర్వహిస్తున్నామని ఈ యాత్రను జయప్రదం చేయాలని కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు నందిపేట భాస్కర్ అన్నారు. సోమవారం మండలపరిధిలోని నడిగడ్డ గ్రామంలో వారు మాట్లాడుతూ ఏప్రిల్ 1 నుండి 14 వరకు బైక్ యాత్రలు ఏప్రిల్ 15 నుండి 26 వరకు పూలే అంబేద్కర్ జాతరలో జిల్లాలోని జటప్రోలు గ్రామంలో ఏప్రిల్ 14న బైకు యాత్ర ప్రారంభమై పెంట్లవెల్లి కొల్లాపూర్ పెద్దకొత్తపల్లి లింగాల్ బల్మూర్ అచ్చంపేట ఉప్పునుంతల వెల్దండ ఊరుకొండ తిరుగుతూ తెలకపల్లి మండల కేంద్రానికి చేరుకుని దళితవాడల్లో ర్యాలీ నిర్వహించి బస్టాండు ప్రాంగణంలో నిరసన చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు అంతటి కాశన్న రాష్ట్ర కమిటీ సభ్యులు హనుమంతు జిల్లా నాయకులు జగన్ సహాయ కార్యదర్శి రాజు మండల నాయకులు కాశన్న సభ్యులు హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

కల్వకుర్తి : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో గొప్ప ఆశయంతో ప్రవేశపెట్టిన దళిత బంధు పథకం లబ్ధిదారుల ఎంపిక పార్టీలకు అతీతంగా చేపట్టాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పరుశరాములు అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం కేవీపీఎస్ చేపట్టిన బైక్ జాత సోమవారం కల్వకుర్తికి చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న, ఉపాధ్యక్షులు హనుమంతు, సిఐటియు జిల్లా అధ్యక్షులు అంజనేయులు, సీనియర్ నాయకులు ఏపీ మల్లయ్య, కౌన్సిలర్ గోరేటి శ్రీను, నాయకులు సత్యనారాయణ, గురుమూర్తి, అశోక్, జగన్, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

తాగునీరు సౌకర్యం కల్పించాలి

అచ్చంపేట : అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ ఏరియా నల్లమల్ల ప్రాంతంలో మల్లాపూర్ చెంచుపెంటలో తాగునీటి సౌకర్యం లేక చెంచులు అవస్థలు పడుతున్నారు. సోమవారం ప్రజావాణిలో కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. మల్లాపూర్ పెంటలో మిషన్ భగీరథ నీళ్ల రావడంలేదని , ఉటబావి ఉన్నప్పటికీ మరమ్మతులు నోచుకోకపో వడంతో నేపయోగంగా ఉందని ,ఎండాకాలం దాహంతో అల్లాడుతున్నామని ఫిర్యాదులు పేర్కొన్నారు. కల్పించడంలో ఆర్డబ్ల్యూఎస్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని చెంచులు పేర్కొన్నారు. ఫిర్యాదు చేసిన వారిలో మల్లాపూర్ చెంచులు బయన్న ,లక్ష్మయ్య లింగమయ్య ,మల్లయ్య ,గురువయ్య, తదితరులు ఉన్నారు.

ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



కల్వకుర్తి : కల్వకుర్తి పట్టణంతోపాటు మండలంలోని వివిధ గ్రామాలల్లో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. వివిధ రాజకీయ పార్టీల నాయకులతో పాటు ప్రజా సంఘాల నాయకులు పలచోట్ల అంబేద్కర్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు సీఐటీయూ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాసులు తదితరులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ఫరహాబాద్ సఫారీ టైగర్ టూరిజంను తొలగించాలి

అచ్చంపేట : అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ ఏరియాలో మల్లాపూర్ పరిధిలో అటవీ శాఖ వారు నిర్వహిస్తున్న ఫరహాబాద్ సఫారీ టైగర్ టూరిజంను తొలగించాలని మల్లపూర్ పెంట చెంచులు గురవయ్య ,లక్ష్మయ్య, లింగమయ్య ,బయన్న ,పలువురు సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.

ఐఐటి టాలెంట్ టెస్ట్‌లో అచ్చంపేట విద్యార్థులు ప్రతిభ

అచ్చంపేట రూరల్ : అచ్చంపేటకు చెందిన జీఎస్ఆర్ ఆదిత్య



గీతాంజలి స్కూల్ విద్యార్థులు సుచిరిండియా పౌండేషన్ వారు నిర్వహించిన జాతీయ మరియు రాష్ట్ర స్థాయి ఐఐటి టాలెంట్ టెస్ట్‌లో ఉత్తమ ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయి మరియు జిల్లా స్థాయి ర్యాంకులు సాధించి సర్ సి.వి. రామన్ యంగ్ జీనియస్ అవార్డులను స్వీకరించారు. రాష్ట్ర స్థాయిలో 2వ ర్యాంకు కే. చరణ్, జిల్లా స్థాయి ర్యాంకులు యు. సహస్ర, సాయి విశాలాక్షి, విద్యధరి, రాజు, తేజశ్రీ, వరుణ్, ఎజ్రా శాస్త్రి అనే విద్యార్థులు సాధించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి నూతనపాటి వెంకటరమణ చేతుల మీదుగా ఉత్తమ పాఠశాల అవార్డును గీతాంజలి పాఠశాల ప్రిన్సిపాల్ ఎ. హలరాజు స్వీకరించారు కార్యక్రమంలో సుచరిండియా డైరెక్టర్ లయన్ డాక్టర్ వై. కిరణ్, సినీ నటుడు అడవి శేషు, వి6 తీన్మార్ ఫేం చంద్రవ్వ, పాఠశాల ఇంచార్జి రఘునాథ శర్మ,ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

చెంచుల జీవన పరిణామాలు పెంచేందుకు కృషి

అచ్చంపేట : అమరాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ ఏరియా నల్లమల్ల అటవీ ప్రాంతంలో నివాసం ఉటున్న చెంచులు దినంగా అంతరించి పోతున్నారు. చెంచు జాతిని కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా వైద్యాధిక శాఖ అధికారి సుధాకర్ అన్నారు. సోమవారం అప్పాపూర్, బౌరాపూర్ చెంచు పెంటలలో పోషక విలువలతో కూడిన మగువ ,ఇప్ప పువ్వా లడ్డూలను పంపిణీ చేశారు. రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళసై , రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ అజయ్ మిశ్రా, సీఈవో మదన్మోహన్, జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ సూచన మేరకు ఎన్ ఐ ఎన్ వారి సహకారంతో పోషక ఆహారంతో కూడిన లడ్డులను పంపిణీ చేశారు ఈ పోషక విలువల గల లడ్డూల ద్వారా చెంచుల ఆరోగ్య ప్రమాణాలు పెరుగుతాయి అన్నారు. చెంచు జనాభాను కాపాడుకునేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కార్యదర్శి రమేష్ ,వైస్ చైర్మన్ శ్రీధర్, కమిటీ సభ్యులు కృష్ణారావు ,అశోక్ ప్రసాద్ ,లౌక్య నాయక్ ,సర్పంచి బాల గురువయ్య, తదితరులు ఉన్నారు.

మన ఊరు మన చరిత్ర పై అవగాహన సదస్సు

కందనూలు : జిల్లా కేంద్రంలో ని ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాల లో "మన ఊరు మన చరిత్ర" ప్రాజెక్టు గురించి ప్రిన్సిపల్ కమర్ సుల్తాన్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మన ఊరు మన చరిత్ర జిల్లా ప్రాజెక్టు కోఆర్డినేటర్ డాక్టర్ పెబ్బేటి మల్లికార్జున్ హాజరై విద్యార్థులకు అవగాహన కల్పించారు.సమావేశంలో కళాశాల అధ్యాపకులు ఖాజాబీ, కోదండ రాములు, రామకృష్ణ, అంజయ్య,ఉమాదేవి,వనిత రాఘవేందర్, నరేష్ విద్యార్థులు పాల్గొన్నారు.

కొల్లాపూర్: కొల్లాపూర్ పట్టణంలో ని ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో మన ఊరు మన చరిత్ర ప్రాజెక్టు గురించి ఇంచార్జి ప్రిన్సిపల్ రామరాజు యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం అవగాహన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మన ఊరు-మన చరిత్ర జిల్లా ప్రాజెక్టు కో.ఆర్డినేటర్ డాక్టర్ పెబ్బేటి మల్లికార్జున్ సామాజిక కార్యకర్త నందు యాదగిరి,కళాశాల అధ్యాపకులు శివ, వెంకటయ్య,రమేష్ కుమార్,జగన్నాథం, స్వామి సాగర్,సోఫీ పాష, కవిత, మౌనిక, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

ముస్లింలకు అండగా కేసీఆర్ ప్రభుత్వం

కందనూలు : ముస్లింల సంక్షేమానికి ముఖ్యమంత్రి కెసిఆర్ సారథ్యంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం పాటుపడుతుందని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి అన్నారు. సోమవారం రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నిరుపేద ముస్లింలకు రంజాన్ తోఫా కార్యక్రమంలో భాగంగా మస్జిద్ ఏ మహ పూస్ బిన్ మహ పూస్ మస్జిద్ అవరణలో ఆర్డీఓ నాగలక్ష్మి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ ఆర్డీవో నాగలక్ష్మి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దొడ్ల ఈశ్వర్ రెడ్డి, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు మస్తాక్ అహ్మద్,జిల్లా హజ్ సొసైటీ అధ్యక్షుడు షేక్ ఫరీద్ అహ్మద్, ముస్లిం సంఘాల బాధ్యులు మహమ్మద్ జైనుల అబిదిన్, సయ్యద్ రఫీ యొద్దిన్, అబ్దుల్లా ఖాన్,జామా మస్జిద్ ఇమామ్ అబ్దుల్ హఖ్, మున్సిపల్ కౌన్సిలర్లు మహమ్మద్ ఖాజా ఖాన్, ఇషాహక్ మియ్యా,వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొహమ్మద్ హమీద్ ఖాన్, రెవెన్యూ శాఖ అధికారి అబిద్ అలి తదితరులు ఉన్నారు.

నూతన భవనాన్ని ఎమ్మెల్యే పరిశీలన

తాడూర్ : మండల పరిధిలోని శిరసావాడ గ్రామంలో ఎంజెఆర్‌ట్రస్ట్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన హై స్కూల్ భవనాన్ని సోమవారం ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి పరిశీలించారు. పనులు మొత్తం పూర్తయినావని మేలో కేటీఆర్ చేతుల మీదుగా ప్రారంభం చేయనున్నట్లు ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి తెలిపారు. ఎంజాయ్ ట్రస్టు ఆధ్వర్యంలో మండల పరిధి లోని శిరసావాడ తాడూరు భవనాలను నిర్మించి పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో విద్యను అందించడమే లక్ష్యంతో నిర్మాణం చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడ యార రమేష్, రైతుబంధు మండల అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షులు బొడ్డు రమణ, గౌరీ కుమార్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బొడ్రాయి పండుగలోఎమ్మెల్యే హాజరు

పెద్దకొత్తపల్లి : మండలం పరిధిలోని ఆదిరాల గ్రామంలో సంవత్సర బొడ్రాయి పండుగ సందర్భంగా సోమవారం కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. మొదట ఆదిరాల గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయంలో కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి గ్రామ సర్పంచ్ భాగ్యమ్మ కురుమయ్య శాలువాతో సన్మానించారు.కార్యక్రమంలో పెద్ద కొత్తపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గణేష్ రావు, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పిల్లిగుంట్ల నాగరాజు,వెంకటేశ్వరరావు,టిఆర్ఎస్ నాయకులు సోమిశెట్టి రాజశేఖర్ , నరసింహ, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం



ఇటిక్యాల : మండలంలోని జింకలపల్లి స్టేజి దగ్గర సోమవారం మునగాల సర్పంచ్ కొప్పుల జయలక్ష్మి ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభిం చడానికి ముఖ్యఅతిథిగా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రయా ణికులకు దాహం తీర్చే ప్రక్రియలో భాగంగా ఇలాంటి చలివేంద్రాలు ఏర్పాటు చేయడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ఎస్ నాయకులు లక్ష్మీనారాయణ రెడ్డి,చంద్రహాస్ రెడ్డి, వేముల శేఖర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి తిమ్మాపురం నారాయణ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతుల ప్రదానం



గట్టు : మండలంలో దిగంబర స్వామి ఉత్సవాల సందర్భంగా బండలాగుడు పోటీల్లోని విజేతలకు గట్టు జెడ్పీటీసీ బస్సు శ్యామల హనుమంత నాయుడు సోమవారం బహుమతులను ప్రదానం చేశారు. మొదటి బహుమతి డాక్టర్ గురు తంతంతంతంతంతంతనాథ్ కొత్తకోట డోన్ తాలూకా రూ.50000 వేలు, రెండో బహుమతి ఎం నాగేశ్వర్ రెడ్డి కృష్ణాపురం అనంతపురం జిల్లా రూ.40000 వేలు , మూడో బహుమతి వీ సుధాకర్ రెడ్డి కంచు పాడు గ్రామం ఉండవెల్లి మండలం రూ.30000 వేలు, నాల్గో బహుమతి పైకం లక్ష్మీనారాయణ పెద్దొడ్డి గ్రామం మల్దకల్ మండలం రూ. 20000వేలు అందజేశారు. మొత్తంగా బండలాగుడు పోటీలకు 7 జతలు పాల్గొ న్నాయి. నాలుగు జతలు బహుమతి అందుకోగా మిగతా మూడు జతలకు కన్సోలేషన్ కింద ఒక్కోక్క జతకు రూ.5000లు అందజేశారు.

ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి
- కలెక్టర్ వల్లూరు క్రాంతి



ధరూర్ : ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులు, తాహసీల్దార్‌లను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశంహాలులో ఏర్పాటు చేసిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల ప్రజల ద్వారా 147 ఫిర్యాదులను స్వీకరించారు. వీటిలో ఆసరా పెన్షన్ కు సంబంధించి 13 , భూ సమస్యలపై 14 , రెండు పడకల గదులకు సంబంధించి 105 దరఖాస్తులు , తదితర సమస్యలపై 15 ఫిర్యాదులు వచ్చాయని పేర్కొన్నారు. ప్రజా ఫిర్యాదులను సంబంధిత అధికారులకు అందజేసి సమస్యలను పరిశీలించి పరిష్కారించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల జిల్లా అధికారులు సంబంధిత మండల అధికారులతో చర్చించి వారి పరిధిలోని దరఖాస్తులు పరిష్క రించేలా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భూ సమస్యలపై వచ్చిన దరకాస్తులను పరిశీలించి మీ సేవలో సక్సేషన్ కింద దరఖాస్తు చేసుకోవాలని దరఖాస్తుదారుడికి వివరించారు. భూ సమస్యలపై ఫిర్యాదులను పరిశీలించి ఆయా మండలాల తాహసీల్దార్ లతో మాట్లాడి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో అర్డీఒ రాములు , ఏ ఓ యాదగిరి ,సూపరింటెండెంట్ రాజు ,అధికారులు పాల్గొన్నారు.

పోలీస్ ప్రజావాణికి ఏడు దరఖాస్తులు



ధరూర్ : స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కి ఏడు దరఖాస్తులు వచ్చినట్లు ఎస్పీ కె. సృజన తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ఏడుగురు బాధితులు జిల్లా ఎస్పీని కలిసి తమ సమస్యలను వివరించారు. అనంతరం అర్జీలను సమర్పించారు. వారి సమస్యలను విన్న ఎస్పీ సంబంధిత పోలీసు అధికా రులకు ప్రత్యక్షంగా ఫోన్‌లో మాట్లాడిదరఖాస్తులను వెంటనే పరిష్క రించాలని ఆదేశించారు.భూములకు సంబంధించిన ఎటువంటి ఫిర్యాదులు అయినా కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలనిసూచించారు. ఈ సంద ర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ బాధితులకు అండగా ఉండి న్యాయ సహా యం అందించడానికి పోలీస్ స్టేషన్ సిబ్బంది కృషి చేయాలన్నారు. ఫిర్యాదులపై చర్యలు తీసుకొని పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు చేపడుతున్నా దర్యాప్తు పూర్వాపరాలను బాధితులకు ఎప్పటికప్పుడు తెలియజేయాలన్నారు.భూ వివాదాలకు సంభందించి 04, కుటుంబ తగాదాలకు సంభందించి 02 , ఇతర అంశాలకు సంబంధించి ఒక ఫిర్యాదు అందినట్లు తెలిపారు.

నర్సరీని పరిశీలించిన ఎంపీడీవో



ఊట్కూర్ : మండలకేంద్రంలోని నర్సరీని ఎంపీడీవో కాళప్ప, స్థానిక సర్పంచ్ సూర్యప్రకాశ్ రెడ్డి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు జీవమృతం తయారు చేసే విధానంను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ జీవామృతం ఎలాతయారు చే యాలో కావలసిన పదార్థాలు ఎలావాడాలి తదితర అంశాలపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో పత్రిక కార్యదర్శి సుబ్బారెడ్డి, ఈసీ శ్రీనివాస్ పాల్గొన్నారు.

లీడర్షిప్ లక్షణాలు ఉండాలి : షీ టీం ఎస్ఐ



ఊట్కూర్ : విద్యార్థులు చిన్నతనం నుంచే లీడర్షిప్ లక్షణాలు కలిగి ఉండాలని ఎస్సై సుధా మాధురి అన్నారు. సోమవారం మండలంలోని పెద్ద జట్రం జెడ్పీహెచ్ఎస్‌లో షీ టీమ్ ఇన్‌చార్జీ ఎస్ఐ సుధామాధురి ఆధ్వర్యంలో షీ టీమ్ పోలీసులు విద్యార్థినులకు ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, వేధిం పులు, చదువుపై శ్రద్ధ, గోల్ సెట్టింగ్, సెల్ ఫోన్ విని యోగం వల్ల ఏర్పడే అనార్థాలు తదితర విషయాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ స్కూల్లో, కాలేజీలలో, బస్టాప్ లో, నిర్మానుష్య ప్రాంతాల్లో అమ్మాయిలను ఎవరైనా వేధిం పులకు గురిచేసినట్లా అయితే వెంటనే జిల్లా షీ టీం పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్ 87126 70398 లేదా డయల్ 100 కాల్ చేసి పోలీసువారికి సమాచారం ఇవ్వాలన్నారు . ఏటువంటి విషయాలు ఉన్న తల్లిదండ్రుల ద్వారా ధైర్యంగా పోలీసు వారికి సమాచారం ఇవ్వాలన్నారు. విద్యార్థినిలు విద్యార్థి దశలో సెల్ ఫోన్ విని యోగం తగ్గించుకుని చదువుపై శ్రద్ధ కనబరచాలని సూచించారు. చిన్న తనం నుండే చదువుపై శ్రద్ధ కనబరచాలన్నారు.చాలామంది విద్యార్థులు నిరుపేద కుటుంబం నుంచి వచ్చి ప్రభుత్వ పాఠశాలలో చదివి మేధావులైన వారు ఈ రోజు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో ఉన్నత స్థితిలో ఉన్నారని ఈ సందర్భంగా ఆమె గుర్తుచేశారు. కౌమార దశ నుంచే క్రమశిక్షణ, సామర్థ్యం,పెద్దలను గౌరవించడం,బాధ్యతతో పనులు నిర్వహించు కోవడంతదితర విషయాలను అలవర్చుకోవాలని సూచించారు. విద్యార్థులు తల్లిదండ్రులకు, సమాజానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో, ప్రిన్సిపాల్స్, హెడ్ మాస్టర్, ఉపాధ్యా యులు, విద్యార్థినులు, షీ టీం పోలీసులు బాల్‌రాజ్ పాల్గొన్నారు.

పల్లెల అభివృద్ధే లక్ష్యం : ఎంపీ





ధన్వాడ : పల్లెల అభివృద్ధే లక్ష్యం ప్రభుత్వ లక్ష్యం అని ఎంపీ మన్నెశ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని కిష్టాపూర్ గ్రామ పంచాయతీలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా కూరగాయల మార్కెట్, గ్రామ పంచాయతీ భవన శంకుస్థాపన, గ్రంథాలయం, రు. 28 లక్షలతో నిర్మిస్తున్న కాజ్ వే నిర్మాణ పనులకు శంకుస్థాపన, మన ఊరు- మన బడి క్రింద చేపట్టిన పనుల ప్రారంభోత్సవం , రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న దళితులకు మూడు ఎకరాల భూముల లబ్ధిదారులకు పట్టా పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమాలలో ఎంపీ మన్నే శ్రీనివాస్ రెడ్డి, జెడ్పీ చైర్పర్సన్ వనజమ్మ, నారాయణపేట ఎమ్మెల్యే ఎస్ రాజేందర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మన్నే శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం 2014 లో వచ్చిన తరువాత దళిత కుటుంబాలకు మూడు ఎకరాల భూమి ని అందించడం జరిగిందన్నారు. ఎంపిక చేసిన దళితులకు పట్టా పాస్‌పుస్తకాలను అందించినట్లు పేర్కొన్నారు. పల్లెలు పట్టణాలుగా మారుతున్నాయన్నారు. తెలంగాణ ఏర్పాటు అయినప్పటి నుంచి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఉండాలని ఉద్దేశ్యంతో పల్లెలను సీఎం అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికీ అందేటట్లు చర్యలు తీసుకుం టున్నారన్నారు. భారత దేశం లో ఎక్కడ లేని పథకాలు మన తెలంగాణలో కేసీఆర్ ప్రవేశపెట్టారని పేర్కొ న్నారు. దేశానికి ధాన్యం సరఫరా చేసేస్థాయికి తెలం గాణ చేరిందన్నారు. ఎమ్మెల్లే ఎస్ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ లోని ప్రతి దళి తులు అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలని అన్నారు. తెలంగాణ వచ్చిన తరువాత దళితులకు 3 ఏకారాలు ఇ వ్వాలనే ఉద్దేశంతో 2014 లో దాదాపు 50 మందికి 150 ఎకరాలలో 50 మందికి 3 ఎకరాల చొప్పున పట్టా పాస్ బుక్‌లు అందించడం చాలా అభినంద నీయమన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్లాట్ లు ఉన్నవారికి గృహ లక్ష్మీ పథకం కింద ఇండ్ల నిర్మాణం కోసం రూ.3 లక్షలు అందించడం జరుగుతోందన్నారు. ఇంటింటికీ తిరిగి అర్హులైన వారికి దళిత బందు పతాకాన్ని అమలు చేస్తున్నామన్నారు. తెలంగాణ సచివాలయనికి బాబా సాహెబ్ అంబేడ్కర్ పేరు పెట్టడం జరిగిందన్నారు. సచివాలయం పక్కనే 125 ఫీట్ల ఎత్తున విగ్రహాని ఏర్పాటు చేసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ యువకులు చదువులో రాణించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. గ్రామాలలో మన ఉరు -మన బడి పనులు పూర్తయిన సందర్భంగా వంట శాలను, గ్రంథాలయాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్ పర్సన్ వనజమ్మ, గ్రంథాలయ చైర్మన్ రామకృష్ణ, విద్యాశాఖ అధికారి లియాఖాత్ అలీ, జెడ్పీటీసీ విమల బాయి, మార్కెట్ కమిటీ జ్యోతి, ఎంపీపీ , తాహసీల్దార్ నాగలక్ష్మీ ఎంపీడీఓ, గ్రామస్తులు పాల్గొన్నారు.



సాంస్కృతిక రంగాన్ని విస్తరింపజేయాలి

- రాష్ట్ర కార్యదర్శి కట్ట నరసింహ



ధరూర్/మల్దకల్ : ప్రజల్లో చైతన్యం నింపుతూ సాంస్కృతిక రంగాన్ని విస్తరింపజేయాలని ప్రజా నాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కట్ట నరసింహ తెలిపారు. సోమవారం జిల్లాలో ప్రజానాట్యమండలి కళాకారుల ఆత్మీయ సమ్మేళనం జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవనంలో నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యదర్శి కట్ట నర సింహ హాజరై మాట్లాడుతూ.. సాంస్కృతిక రంగాన్ని విస్తరింప చేసేందుకు ప్రజా కళాకారులు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాష్ట్రం లో వృత్తి కళాకారులకు ప్రభుత్వం చేయూత ని వ్వాలని కోరారు. ప్రజల కోసం ప్రజా నాట్య మం డలి ఆటైపాటై ముందుకు సాగుతుందని, ప్రజా సంస్కృతిని కాపాడుకునేందుకు కృషి చేస్తుందని పేర్కొ న్నారు. సమాజంలోని రుగ్మతలను తొలగి ంచెందుకు గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలను చైతన్య పరుస్తుందన్నారు. ప్రజానాట్యమండలి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పవన్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి వీవీ నరసింహ పాల్గొని మాట్లాడారు. ఆత్మీయ సమ్మేళనంలో జిల్లాలోని ఆయా మండలాల నుంచి 52 మంది కళాకారులు ప్రజానాట్యమండలి కళా కారులు పాల్గొన్నారు.

ప్రజానాట్యమండలి జిల్లా కమిటీ ఎన్నిక

22 మంది కళాకారులతో జోగులాంబ గద్వాల జిల్లా ప్రజానాట్యమండలి కమిటీని ఎన్నుకున్నారు. ప్రజానాట్యమండలి జిల్లా గౌరవ అధ్యక్షులుగా శ్రీనివాస్ రెడ్డి, అధ్యక్షులుగా అలీ అక్బర్, ఉపాధ్య క్షులుగా మంద సత్యం, జిల్లా కార్యదర్శిగా ఎస్. ఆశన్న, సహాయ కార్యదర్శిగా లక్ష్మి జి రాజు, ప్రచార కార్యదర్శులుగా గట్టు నరసింహ, తిరుమలేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కమిటీ సభ్యులుగా ఈదన్న, అభిరామ్ జీవరాజు, తిమ్మప్ప, రమేష్, వెంకటేష్, నాగరాజు, తదితరులను ఎన్నుకున్నారు.

నేటి ప్లీనరీని జయప్రదం చేయండి : జిల్లాధ్యక్షుడు

ధరూర్ : హైదరాబాద్‌లోని శిల్పకళా భవనంలో మంగళవారం ఉదయం 9గంటల నుంచి రాత్రి 8గంటల వరకు నిర్వహించే ప్లీనరీ సమావేశాల్లో జిల్లాలోని ఫోటో వీడియో గ్రాఫర్ల సంఘల నాయకులు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని జోగులాంబ గద్వాల ఫోటో వీడియో గ్రాఫర్ సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్. శేఖర్ సోమవారం ఒక ప్రకటన కోరారు. దేశ ఫోటోగ్రఫీ చరిత్రలో మొట్టమొదటిసారిగా తెలంగాణ రాష్ట్ర ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర, జిల్లా కార్యవర్గ సభ్యులు ,మండలాల పీ. ఎస్.టీలు శాశ్వత సభ్యులతో దాదాపు 3,000 మంది నాయకులు ఫోటో గ్రాఫర్లతో సంఘం అభివృద్ధికి బాటలు వేసే సమావేశామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా లోని పట్టణ, మండలాల పీఎస్టీలు ఉదయం 6 గంటలకల్లా గద్వాల జిల్లా నుంచి కలిసికట్టుగా బయలుదేరనున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ సమయపాలన పాటించి పెద్ద ఎత్తున హాజరు కావాలని కోరారు.

కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ



ఇటిక్యాల : మండల కేంద్రంలోని తాహసీల్దార్ కార్యాలయంలో సోమవారం కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను జిల్లా పరిషత్ చైర్పర్సన్ సరితా తిరుపతయ్య, నూతన ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ అబ్రహం, ఢిల్లీ అధికార ప్రతినిధి డాక్టర్ మందా జగన్నాథం, 100 మంది లబ్ధిదారులకు రూ.10,011,600/- కోట్ల రూ. విలువజేసే చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భగా వారు మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మీ షాదీ ముబారక్ పథకాలు ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచనలో పుట్టిందన్నారు.ఆడపడుచులకు పెద్దన్నయ్యల అండగా ఉంటు న్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలను ఆర్థికంగా ఆదుకునేందుకు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని అన్నారు. కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకంతో పేదింటి ఆడబిడ్డల పెండ్లికి రూ.1,00116/- వేలు సహాయం అందిస్తుందని అన్నారు. మహిళల సంక్షే మానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని అన్నారు. మహిళల రక్షణ కోసం షీ టీమ్ , గర్భిని స్త్రీ, చిన్నారుల ఆరోగ్య కోసం ఆరోగ్య లక్ష్మి , బాలింతలు, చిన్నారుల కోసం కేసీఆర్ కీట్స్ లాంటి పథకాలను ప్రవేశ పెట్టారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ హనుమంతు రెడ్డి, ఎంపీపీ స్నేహశ్రీధర్ రెడ్డి, సింగల్ విండో అధ్యక్షులు రంగారెడ్డి, తాహసీల్దార్ సుబ్రహ్మణ,షేక్ పల్లి సర్పంచ్ రవీందర్ రెడ్డి, తిమ్మాపురం నారాయణ నాయుడు,సుధాకర్ రెడ్డి, సుంకన్న, , వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

సాక్షులను ఒత్తిడీకి గురి చేయ్యొద్దు

ధరూర్ : బాధితులు లేదా సాక్షులను ఎవరైనా నిందితులు ఒత్తిడీకి, ప్రలోబాలకు గురిచేస్తే పోలీస్‌ల దృష్టి తీసుకురావాలని డీఎస్పీ ఎస్‌సీ హెచ్ రంగస్వామి సూచి ం చారు. సోమవారం జిల్లాలో ఆయ పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన కేసులలో నిందితులకు శిక్ష పడేందుకు తీసుకుంటున్న చర్యలలో భాగంగా జిల్లా ఎస్పీ కె. సృజన సూచన మేరకు.. డీఎస్పీ ఎస్ సీ హెచ్ రంగస్వామి మల్దకల్, కొదండపురం, గద్వాల్‌రూరల్, గద్వాల్‌టౌన్, కేటిదొడ్డి, రాజోలి పోలీస్ స్టేషన్ లకు సంభందించిన 7 ఫోక్సో కేసులలో కోర్టు ట్రయల్స్ ఉన్న సందర్భంగాబాధితులు, సాక్షులకు కోర్టు ట్రయల్స్ సమయంలో తెలియజేయాల్సిన వివరాలు,తీసుకోవలసిన జాగ్రత్తలపై వివరించారు. అందులో బాగంగా బాధితులకు స్టేట్మెంట్ రికార్డ్‌ను చదివి వినిపించడంతో పాటు ముద్దాయిల వివరాలు వివరించారు. బాధితులను లేద సాక్షులను నిందితులు ఎవరైన ఒత్తిడీకి గురిచేస్తున్నారా, ప్రలోబాలకు గురిచేస్తున్నారా తదితర వివ రాలను అడిగి తెలుసుకున్నారు.సాక్షులు ఎవరూ కుడా ఎలాంటి ఆందోళన చెందకుండా మేజి స్ట్రేట్ ముందు జరిగిన విషయాలు, చూసిన విష యాలను తెలియ జేయాలని డీఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో మల్దకల్, కేటి దొడ్డి, కోదండ పూర్ ఎస్సై లు ఆర్. శేఖర్ , వెంకటేష్ , వెంకట స్వామి , కోర్టు లైసన్‌అధికారి ఎస్సై రషీద్ ,కోర్టు డ్యూటీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందు ..

ఊట్కూర్ : మండల కేంద్రమైన ఉట్కూరులో రంజాన్ సందర్భంగా ఇఫ్తార్ విం దులో సోమవారం మ క్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మో హన్ రెడ్డి పాల్గొ న్నారు. ఈ కార్యక మంలో జెడ్పీటీసీ అశోక్ గౌడ్, మాజీ జెడ్పీటీసీ అర వింద్ కుమార్ , బీ ఆర్ ఎస్ మండల నాయకులు సుధాకర్ రెడ్డి లక్ష్మారెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులు గ్రామ పెద్దలు ముస్లింలు తదితరులు పాల్గొన్నారు.



సమస్యల పరిష్కారానికి కృషి : చైర్మన్



ధరూర్ : గద్వాల జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలోని 28వ వార్డును మున్సిపల్ చైర్మన్ బీఎస్.కేశవ్ పర్యటించి వార్డుల్లో సీసీరోడ్లు, డ్రైనేజీ ,తాగునీరు , విద్యుత్ తదితర సమస్యలపై కాలనీ వాసులను ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ కేశవ్ మాట్లాడుతూ వార్డుల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్ స్తంభాల మర్మతులు తదితర సమస్యలపై, పైపు లైన్ కొరకు తవ్విన గుంతలను వెంటనే పూడ్చివేయాలన్నారు. డ్రైనేజీల వల్ల ఎలాంటి ఇబ్బందులు లేకుండా వాటిని మరమ్మతులు, మురుగు కాలువలు, చెత్త చెదారం ఎప్పటికి అప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని జవాన్లను ఆదేశించారు. మీకు ఎలాంటి సమస్యలున్న తమ దృష్టికి తీసుకొచ్చిన వెంటనే పరిష్కరిస్తామని వార్డ్ ప్రజలకు చైర్మన్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు డీఈ, ఏఈ, లైన్‌మెన్ శ్రీనివాసులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సంతకాల సేకరణ విజయవంతం



ధరూర్ : తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన సంతకాల సేకరణ సోమవారం మొదటిరోజు విజయవంతంమైంది. జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రం మండల కేంద్రాల నుంచి వచ్చిన దరఖాస్తులు దాదాపుగా 69, సభ్యత్వం మెంబర్స్ 127 ఉండగా సంతకాలు సేకరణ 50శాతం పూర్తయింది. మిగతా వారు మంగళవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు మీ ప్రాంతాలలో వర్కింగ్ జర్నలిస్టులు మార్కర్ పెన్నుతో సంతకాలు చేసి తమ వాట్సాప్ నెంబర్. 9849349434,మెయిల్ ఐడీకి giribabu8559@gmail.com పంపించాలని తెలిపారు.

మిషన్ భగీరథ వాటర్ ప్లాంట్ పరిశీలన

ధరూర్ : జోగుళ్లాంబ గద్వాల జిల్లా అయిజ పురపాలక సంఘం చైర్మన్ చిన్న దేవన్న అసిస్టెంట్ ఇంజినీర్, బీఆర్ఎస్ నాయకులతో కలిసి జూరాల వద్ద గల మిషన్ భగీరథ వాటర్ ప్లాంట్‌ను సోమవారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ గత నాలుగు రోజులుగా మిషన్ భగీరథ నీళ్లు రాక పోవడంతో పట్టణ ప్రజలు అవస్థలు పడుతున్నారని, ఏ సమస్య ఉందని తెలుసుకోవడానికి జూరాల దగ్గర గల మిషన్ భగీరథ వాటర్ ప్లాంట్ పరిశీలించినట్లు తెలిపారు. ఇక్కడ ఎస్.ఆర్ బటర్‌ఫ్లై వాల్ రిపేర్‌కు రావడంతో జిల్లా వ్యాప్తంగా నీరు బంద్ అయినట్లు తెలిపారు. రిపేర్ చేసి వీలయినంత త్వరగా అయిజకు నీళ్ల వదిలేలా చూడాలని చరవాని ద్వారా మిషన్ భగీరథ డీఈ చైర్మన్ సూచించారు. ఇప్పుడే వాటర్ పంపిణీ స్టార్ట్ చేస్తామని నేటి సాయంత్రానికల్లా అయిజ పట్టణంకు నీరు వదలుతున్నట్లు చైర్మన్‌కి డీఈ తెలిపారు. త్వరగా పట్టణానికి నీరు విడుదలయ్యేల చూడాలని డీఈని కోరడంతో ఆయన స్పందించి నీళ్ల అయిజకు చేరుకునేలా చూస్తానని తెలిపారని చైర్మన్ తెలిపారు. చైర్మన్ వెంబడి మునిసిపల్ అసిస్టెంట్ ఇంజినీర్ గోపాల్ , నాయకులు తెలుగు ఆంజనేయులు , చాకలి హుసేన్ , మునిసిపల్ సిబ్బంది నాగరాజు, నరేష్, వీరేష్ తదితరులు ఉన్నారు.

బేకరీ ప్రారంభం

ఊట్కూర్ : సీఎం ఎఫ్ఎంఈ స్కీం లో భాగంగా మండలం మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో మండలంలోని బిజ్వార్ గ్రామంలో ఆరు లక్షల యూనిట్ ఏర్పాటు చేసిన బేకరీ, నాలుగు లక్షల యూనిట్లతో రెండు కారంపొడి మెషిన్ల పిండి గిర్ని కి సోమవారంమక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ అశోక్ గౌడ్ , పీఏసీఎస్ చైర్మన్ బాల్ రెడ్డి , మాజీ జెడ్పీటీసీ అరవింద్ కుమార్, స్థానిక సర్పంచ్ సావిత్రమ్మ ఎంపీటీసీ హనుమమ్మ ఉపసర్పంచ్ నరసింహులు వెలుగు శాఖ ఏపీఎం నిర్మల,బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, వార్డు సభ్యులు మల్లేష్ , గోవర్ధన్ , లక్ష్మీ , నాగేంద్రమ్మ , గ్రామ అధ్యక్షురాలు గాయత్రి , రెండవ సంఘం అధ్యక్షురాలు శివలీల, మహిళా సంఘం లీడర్లు పద్మమ్మ గ్రామ పెద్దలు , ప్రజలు తదితరులు పాల్గొన్నారు.